ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

ఉదయం

TELEPHONE : 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

వర్క్స్ మేనేజర్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

12/1275

సంపుటి 9 సంచిక 159 విజయవాడ, డిసెంబర్ 11, 1968 బుధవారం 6 పేజీలు 12 పైసలు

రవి ప్రొడక్షన్స్ వారి ప్రొడక్షన్ నెం. 2 లో నటించుటకు నూతన నటీనటులు ఈ నెల 15 నుండి 22 వ తేదీ లోపల ఈ దిగువ ఎడ్రసుకి స్వయంగా హాజరు కావలెను. అప్లికేంట్లు పెట్టుల కయ్యే ఖర్చులు భరించవలసి యుండును.

సెలక్షను కమిటీ : నిర్మాత దర్శకుడు, ఛాయాగ్రాహకుడు, కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్సు.

ఎడ్రసు: రవి ప్రొడక్షన్సు (ప్రై) లిమిటెడ్; రిజిస్టర్డు ఆఫీసు: అమలాపురం, తూ.గో. జిల్లా. A. P.

హరియానా పరిస్థితిపై లోకసభ స్పీకర్ అభిప్రాయం

ఏ పార్టీకి మెజారిటీ వున్నదో నిర్ణయించవలసినది అసెంబ్లీయేనని శ్రీ సంజీవరెడ్డి సూచన

ఇప్పటికీ తనకే హెచ్చు బలం వున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ ప్రకటన

వెంటనే రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చేయాలని దళ నాయకుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 10—

హరియానా అసెంబ్లీలో ఏ పార్టీకి మెజారిటీ ఉన్నదో నిర్ణయించవలసినది ఆ రాష్ట్ర శాసన సభయేనన్న అభిప్రాయాన్ని నేడు లోకసభలో స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి వ్యక్తపరచారు.

అసెంబ్లీ త్వరలో సమావేశం కాగలదన్న ఆశాభావాన్ని కూడా ఆయన ప్రకటించారు.

ప్రశ్నోత్తర సమయం ముగియగానే ప్రతిపక్ష సభ్యులు కోపావేశంతో ఒక్కుమ్మడిగా లేచి నిల్చొని, హరియానా సంక్షోభంపై కేంద్రం నిష్క్రియాత్మకతా వైఖరిని దుయ్యబట్టడానికి ప్రయత్నించినప్పుడు స్పీకర్ శ్రీరెడ్డి తన అభిప్రాయాలను వెల్లడించారు.

తన అభిప్రాయాలు శాసన సభ్యులు సమావేశం నిర్ణయాలకు అనుగుణమైనవని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

ఆ నిర్ణయాల ననుసరించి ఒక ముఖ్యమంత్రి విశ్వాసాన్ని కోల్పోయినదీ లేదీ సర్వదా అసెంబ్లీయే నిర్ణయించవలవచుంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఒకవేళ అసెంబ్లీని సమావేశ పరచడంలో అనవసరమైన జాప్యం జరిగి, మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని చర్చించాలని మెజారిటీ సభ్యులు నిర్ణయించి, ముఖ్యమంత్రికి తదనుగుణమైన విజ్ఞప్తి చేసిన పక్షంలో, ఒక వారంరోజుల లోపల సభను సమావేశపరచవలసిందిగా గవర్నర్‌కు ముఖ్యమంత్రి సలహా ఇవ్వవలసివుంటుందని కూడా శ్రీ సంజీవరెడ్డి స్పష్టీకరించారు.

స్పీకర్ నిర్ణయంపట్ల సభలోని ఉభయ పక్షాలు హర్షాన్ని ప్రకటించాయి.

స్పీకర్ల సమావేశం నిర్ణయాలను ప్రభుత్వం ఆమోదించినదో, లేదో హోంమంత్రి విస్పష్టమైన ప్రకటన చేయాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

శ్రీ బన్సీలాల్ వైఖరి

చండీఘర్, డిసెంబర్ 10— హరియానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ తనకు స్పష్టమైన మెజారిటీ వున్నదని, ప్రస్తుత దశలో అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని నేడు ప్రకటించారు.

శ్రీ బన్సీలాల్ వార్తికా విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీ నుంచి విడిపోయి, ప్రతిపక్షంలో చేరారని చెబుతున్న కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. ల నుంచి ఇంతవరకు తనకు ఎట్టి సహకారం అందలేదని చెప్పారు.

అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ బలం 48 వరకు వున్నదని ఇప్పటికీ తాను విశ్వసిస్తున్నట్టు శ్రీ బన్సీలాల్ ప్రకటించారు.

శ్రీ శర్మ ప్రకటన

చండీఘర్, డిసెంబర్ 10—

హరియానా సంయుక్త విధాయక్ దళ్ నాయకుడు శ్రీ భగవత్‌దయాళ్ శర్మ బన్సీలాల్ మంత్రివర్గం మైనారిటీగా మారినందున వెంటనే రాజీనామా చేయాలని కోరారు.

శ్రీ శర్మ వార్తికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 15 మంది కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. లు పార్టీ నుంచి విడిపోవడంతో అసెంబ్లీలో పాలకపక్షమైన కాంగ్రెసు పార్టీ బలం 33 కు తగ్గిపోయినదని ప్రకటించారు.

రాజకీయంగానూ, నైతికంగానూ, రాజ్యాంగరీత్యా గానీ అధికారంలో కొనసాగే హక్కు బన్సీలాల్ మంత్రి వర్గానికి లేదని శ్రీ శర్మ అన్నారు.

అసెంబ్లీలో పక్షాల బలాబలాలు....

హైదరాబాద్, డిసెంబర్ 10 — ఎస్. రాఘవరెడ్డి : మాదన్నా మాకు పెట్టు రాజన్న దేవుడా అన్నట్లు వుంది యీ వ్యవహారం టి. సి. రాజన్ : కొత్త పద్ధతి ఎంత కాలం అమలులో వుంటుంది?

పి. వి. నరసింహారావు : మరో కొత్త పద్ధతి వచ్చేవరకు.

మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు

అసెంబ్లీలో ప్రస్తావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 10— అసెంబ్లీ సమావేశాల ఆఖరురోజు అయిన నేడు, లాబీలలో కొత్త మంత్రుల నియామకం అవకాశాలను గురించి పెక్కు వీలివార్తలు వినవస్తున్నాయి. ఈ విషయం ఎంత అనక్కని రేకెత్తించిందంటే అసెంబ్లీ సభ్యుడు దాన్ని గురించి ప్రస్తావించడం కూడా జరిగింది.

ఊళ్ళో పూలమాలలు దొరకడం లేదు. ఎవరో మంత్రులయిపోయారని అనుకుంటున్నారు. అసలు సంగతి ఏమిటో తెలియజేస్తారా? అని శ్రీ బెజవాడ పాపిరెడ్డి ముఖ్యమంత్రిని అడిగారు.

అయితే ముఖ్యమంత్రి సమాధానం చెప్పలేదు.

ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ సవరణ బిల్లు

అసెంబ్లీ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 10 — ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టం సవరణ బిల్లును అసెంబ్లీ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సవరణ బిల్లును కూడా అసెంబ్లీ ఆమోదించింది.

హైదరాబాద్‌లో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజిలో ఉపన్యసిస్తున్న ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి

పోచంపాడు ప్రాజెక్టుక్రింద 271 వేల ఎకరాలకు నీరు

1971 నాటికి లభించగలదని అసెంబ్లీలో ఇరిగేషన్ మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 10—

పోచంపాడు ప్రాజెక్టుక్రింద 1971 నాటికి 271 వేల ఎకరాల సాగుకు నీటిని విడుదలచేయగలమని ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్ సిద్దారెడ్డి నేడు అసెంబ్లీలో హామీ నిచ్చారు.

తెలంగాణాకు చెందిన 19 మంది సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి మంత్రి సమాధానం చెబుతూ పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరగడం లేదని అన్నారు. అది చక్కని ప్రణాళికలో పూర్తి కాగలదని మంత్రి చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు మొత్తం 40.1 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయడం జరిగినదని, ప్రభుత్వం ఇప్పటికి పది కోట్ల రూపాయలు ఖర్చు చేసినదని ఆయన అన్నారు.

అది మధ్యరకం ప్రాజెక్టుఅని, గోదావరి నుంచి 65 శతకోటి ఘనపుటడుగుల నీరు లభ్యం కాగలదని ఆయన అన్నారు. ఆ ప్రాజెక్టు కింద 90 శతకోటి ఘనపుటడుగుల నీరు నిల్వచేయడానికి వీలుగా రిజర్వాయర్ నిర్మిస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

ఆ ప్రాజెక్టు నుంచి ఇరిగేషన్ కాల్వ పొడవు 70 మైళ్ళు వుండగలదని, దాని క్రింద నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో భూమి సాగుకాగలదని మంత్రి వివరించారు.

అంతకుముందు సభ్యులు మాట్లాడుతూ ముందుగా నిర్దేశించినట్టు ఖమ్మం, వరంగల్లు, నల్గొండ, అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లా లన్నింటిలో భూమి సాగుకు వీలుగా ఈ ప్రాజెక్టును నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ కె.ఎల్. రావు రూపొందించిన ప్రాజెక్టు నివేదిక ప్రకారం గోదావరి నుంచి ఈ ప్రాజెక్టు 250 శతకోటి ఘనపుటడుగుల నీరు లభ్యం కావలసివుంది. ఇది 50 లక్షల ఎకరాల సాగుకు వినియోగించాలని సంకల్పించారు.

గోదావరి నుంచి 250 శతకోటి ఘనపుటడుగుల నీరును వినియోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు అవకాశం వుండగా మహారాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రకు 65 శతకోటి ఘనపుటడుగుల నీరు వినియోగానికి మాత్రమే అవకాశం కలదని వాదించినదని, దానికి ఆంధ్రప్రదేశ్ తలవంచడం జరిగినదని శ్రీ జి. సత్యనారాయణరావు, శ్రీ పి. గోవర్ధనరెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణాకు 70 కోట్లమేరకు మిగులు నిధులు కలవని, దాన్ని మొత్తం పోచంపాడు ప్రాజెక్టుకు వినియోగించాలని శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య వాదించారు.

ఈ ప్రాజెక్టుకు వరంగల్లుకు కూడా వర్తింపజేయాలని శ్రీ పి. జంగారెడ్డి కోరగా, అదిలాబాద్ జిల్లాకు కూడా వర్తింపచేయాలని శ్రీ పి. నరసారెడ్డి కోరారు.

అసెంబ్లీ శీతాకాల సమావేశం సమాప్తి

18 బిల్లులు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 10— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ శీతాకాల సమావేశం నేడు సరవధికంగా వాయిదాపడింది. 14 రోజులలో 77 గంటలపాటు జరిగిన ఈ సమావేశాలలో 18 బిల్లులను ఆమోదించారు.

311 ప్రశ్నలకు, 1200 అనుబంధ ప్రశ్నలకు, 16 అల్పవ్యవధి ప్రశ్నలకు శాసన సభలో సమాధానం చెప్పారు 44 సావధాన తీర్మానాలకు మంత్రులు సమాధానంచెప్పారు

మంత్రులు 62 ప్రసంగాలు చేయగా సభ్యులు 258 ప్రసంగాలు చేశారు.

అసెంబ్లీలో పార్టీ బలాబలాలు: కాంగ్రెసు 198, డెమొక్రాటిక్ ఫ్రంట్ 36, కమ్యూనిస్టు పార్టీ 10, మార్క్సిస్టు 8, జనసంఘం 3, ఎస్.ఎస్.పి. 2, రిపబ్లికన్ 2, ఇండిపెండెంట్లు 16, మూడు స్థానాలు ఖాళీ.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రెస్ట్‌గేట్ల నిర్మాణం సమస్య

నదీజలాల వివాదంతోపాటు ట్రిబ్యునల్‌కు నివేదించినట్టు రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 15—

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు క్రెస్టు గేట్లను నిర్మించే సమస్య సమేతంగా కృష్ణా-గోదావరి నదీ జలాల వివాదాన్ని ట్రిబ్యునల్‌కు కేంద్రప్రభుత్వం నివేదించినట్టు నేడు రాజ్యసభలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె ఎల్. రావు తెలియజేశారు.

శ్రీ ఎస్. కె. వైశంపాయన అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ట్రిబ్యునల్‌కు జడ్జీలను నామినేట్ చేయవలసిందిగా భారత ప్రధాన న్యాయమూర్తిని కోరినట్టు వెల్లడించారు.

నాగార్జునసాగర్ ఆనకట్ల గురించి, క్రెస్ట్ గేట్ల సమస్య గురించి అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధాన మివ్వడానికి మంత్రి నిరాకరించారు.

ట్రిబ్యునల్‌కు నివేదించిన సమస్యపై తాను వ్యాఖ్యానం చేయగోరడంలేదని ఆయన అన్నారు.

ప్రాజెక్టు అందనాలు మంజూరైన తర్వాత ఆనకట్ట ఎత్తును, దాని పరిమాణాన్ని పెంచడం జరిగినదా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రణాళిక సభ కాల కమిటీచే నియమితమైన ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి అధికార బృందం 1960 లో రాతి ఆనకట్ట ఎత్తు 590 అడుగులు వుండాలని, స్పిల్‌వే లెవెల్ 546 అడుగులు వుండాలని సిఫారసు చేసినట్టు తెలియజేశారు.

ఈ సిఫారసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది, ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు కూడా సమ్మతించింది. కేంద్ర ప్రభుత్వంకూడా దాన్ని పరోక్షంగా అంగీకరించింది.

ఆనకట్ట ఎత్తును 546 నుంచి 590 అడుగులకు పెంచుతూ, క్రెస్ట్‌గేట్ల నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్నదా? అట్టి నిర్ణీతమైన ఎత్తుకాన్ని అమలు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం కోరగలదా? అని మహారాష్ట్రకు చెందిన కాంగ్రెసు సభ్యుడు శ్రీ వైశంపాయన్ ప్రశ్నించారు.

ప్రజాజీవితంనుంచి హుందాగా నిష్క్రమణ

అన్నిపక్షాల రాజకీయ నాయకులకు నిజలింగప్ప, సంజీవరెడ్డిగార్ల సూచన

66 వ జన్మదినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షునికి ఢిల్లీలో సన్మానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 10—

ప్రజాజీవితం నుంచి తమంత తాము హుందాగా విరమించుకోగల శక్తిని అందరు నేర్చుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప, లోకసభ స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నిపక్షాల రాజకీయ నాయకులకు నేడు సూచించారు.

66 వ జన్మదినోత్సవ సందర్భంగా తనకు జరిగిన సన్మానానికి సమాధానం చెబుతూ శ్రీ నిజలింగప్ప, ముఖ్యమంత్రిగాను, కాంగ్రెస్ అధ్యక్షులుగాను పెక్కుమంది కోరికమీద తాను పనిచేయవలసి వచ్చింది, అయితే 1972 ఎన్నికలకు ముందుగానే తాను ప్రజా రంగంనుంచి విరమించుకోవడానికి నిర్ణయించానని ప్రకటించాను. ఈసారి ఎన్నికలలో తాను పోటీ చేయదలచుకోవడంలేదని, తమ స్వగ్రామానికి వెళ్ళి స్థిరపడడానికి తాను నిర్ణయించుకున్నానని ఆయన చెప్పారు.

జన్మదినోత్సవ సందర్భంగా శ్రీ నిజలింగప్పను అభినందిస్తూ లోకసభ స్పీకరు శ్రీ సంజీవరెడ్డి, తాను కాంగ్రెస్ అధ్యక్షుడుగా పనిచేసిన కాలంలో, పది సంవత్సరాలు పదవిలోవున్న వ్యక్తి అయిదు సంవత్సరాల పాటు అయినా రాజకీయాల నుంచి విరమించుకోవాలని సూచించానని అన్నారు. నేను అప్పుడు చేసిన సూచన మీద ఒకసారి పరిశీలించండి అని ఆయన శ్రీ నిజలింగప్పకు సూచించారు.

పాత ధోరణులనే పట్టుకు వేలాడినంత మాత్రాన కాంగ్రెస్ ఎక్కువ కాలం మనగలదని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు, పార్టీ కొత్త మార్గాలలో పురోగమించాలని, శక్తివంతమైన సామాజికపరమైన విధానాలను అవలంబించాలని ఆయన సూచించారు.

తాను అప్పుడు ప్రతిపాదించిన సూచన ఇప్పటికీ కాగితాలమీద మాత్రమే వున్నదని, అంతకంటే ఏమీ జరగలేదని ఆయన వివరాలు వెలిబుచ్చారు.

సన్మాన సభకు ప్రధాని, ఆమె మంత్రివర్గ సహచరులు, పార్లమెంటు సభ్యులు, పెక్కుమంది కాంగ్రెసువాదులు, అనేక మంది రాయబార కార్యాలయ ప్రతినిధులు హాజరయారు.

మాజీ కాంగ్రెసువాదిగా ఉపన్యసిస్తూ శ్రీ సంజీవరెడ్డి తాను అధ్యక్షుడుగా వున్న 1962 పరిస్థితికంటె ఇప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడు; చేయవలసినవని విభిన్నమైనదని పేర్కొన్నారు.

"ఆ రోజులలో మార్గాన్ని చూపడానికి, బలాన్ని వ్యక్తపరచడానికి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ వున్నారు. ఆర్థిక, సాంఘిక, రాజకీయ, ఆర్థిక, అంతర్జాతీయ రంగాలలో అప్పటికంటె ఇప్పుడు విషమ సమస్యలు ఎక్కువయినాయి. జాతి ప్రయోజనాల దృష్ట్యా కాంగ్రెస్ వాదులు ఈ సమస్యలను సూతన దృక్పథంతో పరిశీలించాలి.

(మిగతా 2 వ పేజీలో)

మద్రాసులో కళాశాల విద్యార్థుల మధ్య కొట్లాట

పోలీసులచే లాఠీచార్జీ: పెక్కుమందికి గాయాలు

మద్రాసు డిసెంబర్ 10—

ఇక్కడ మౌంట్‌రోడ్‌లో ప్రభుత్వ బస్సులపై రాళ్ళు రువ్వడానికి పూనుకున్న విద్యార్థులను చెదరగొట్టడానికి నేటి ఉదయం పోలీసులు లాఠీ చార్జీ, బాష్పవాయువు, తూటాలు ప్రయోగించారు.

నగరంలో రెండు చోట్ల లాఠీచార్జీ చేయడం మూలంగా అనేకమందికి గాయాలు తగిలాయి. ఇరవైమంది విద్యార్థులను రాయపేటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

నలుగురు పోలీసులు కూడా గాయపడ్డారు. అందులో ఒకరికి తీవ్రంగా తగిలాయి.

మొదటగా రాయపేటలోని పీటర్సు రోడ్డులో ఉన్న కొత్త కళాశాలవద్ద రెండవది మౌంట్ రోడ్డులోని అప్పు కళాశాలవద్ద పోలీసులు లాఠీచార్జి చేశారు.

అప్పు కళాశాల విద్యార్థులు కొత్త కళాశాల ఉపాధ్యాయుణ్ణి కొన్నిరోజుల క్రితం లవమాన పరిచినట్టు తెలుస్తున్నది. అందుపై కొత్త కళాశాల విద్యార్థులు అప్పు కళాశాల ప్రిన్సిపాల్ క్షమాపణ చెప్పుకోవాలని, అవమాన పరచిన విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నేటి ఉదయం అప్పు కళాశాల విద్యార్థులు కర్రలు తీసుకొని కొత్త కళాశాల హాస్టల్ వద్దకు బయలుదేరి వెళ్ళినట్టు తెలుస్తున్నది. వారు హాస్టల్‌లో ప్రవేశించడానికి ప్రయత్నించినప్పుడు పోలీసులు అరికట్టినట్టు తెలుస్తున్నది.

విద్యార్థులు కొత్త కళాశాలవద్ద పోలీస్ వ్యాన్‌కు నిప్పుపెట్టినట్టు తెలుస్తున్నది. అందుపై విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేశారు

మొదటగా అందిన వార్తలనుబట్టి ప్రభుత్వ అప్పు కళాశాల విద్యార్థులు ఒక ప్రక్కన, ప్రజలు, పోలీసులు రెండవ ప్రక్కన నిలబడి సుమారు ఒక గంటసేపు సంఘర్షణ జరిపినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వ అప్పు కళాశాల ఉపాధ్యాయులకు ప్రజలు, పోలీసులు హాస్టల్ అవరణలోకి ప్రవేశించి నిరసనా రహితంగా విద్యార్థులను కొడుతున్నారని, రక్షణ కావాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

అస్సాంపునర్నిర్మాణానికి రాజ్యాంగ సవరణ బిల్లు

లోకసభలో హోంశాఖ మంత్రి శ్రీ చావన్ ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 10—

అస్సాం రాష్ట్రంలో స్వయం ప్రతిపత్తిగల రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన చట్టాన్ని రూపొందించేందుకు పార్లమెంటుకు అధికారం ఇచ్చే రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోకసభలో ప్రవేశపెట్టారు

ఆ బిల్లులో నాలుగు నిబంధనలు ఉన్నాయి శాసన సభ, మంత్రివర్గం వుండే స్వయం ప్రతిపత్తిగల రాష్ట్రం ఏర్పాటుకు ఆ బిల్లులో అవకాశం కల్పించారు

సెప్టెంబరు 11వ తేదీన ప్రభుత్వం చేసిన ప్రకటనలో సూచించినట్టు రాష్ట్ర శాసనసభలోని గిరిజన సభ్యులతోను, ఇతరులతోను కమిటీని ఏర్పాటు చేయడానికి కూడా ఆనిబంధనలలో అవకాశం కల్పించబడింది.

బిల్లును ప్రవేశ పెడానికి జనసంఘ్ సభ్యుడు ఒకరు అభ్యంతరం లేవదీశారు.

అంతకు ముందు సభవారు ఆ బిల్లు ప్రవేశ పెట్టడానికి శ్రీ చావన్‌కు అనుమతి యిచ్చారు.

1968 డిసెంబర్ 11 బుధవారం
శ్రీ శోభకనామ సంవత్సర మార్గశిర బహుళ షష్ఠి
షష్ఠి : సా॥ 5-25 మఖ : తె॥ 3-28
వర్జ్యం సా॥ 2-31 నుంచి 4-19 వరకు

* * *

1968 డిసెంబర్ 12 గురువారం
శ్రీ శోభకనామ సంవత్సర మార్గశిర బహుళ సప్తమి
సప్తమి సా॥ 6-11 పుబ్బ : తె॥ 4-29
వర్జ్యం : సా॥ 11-48 నుంచి 1-28 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

కులొక గుణపాఠం

"చరితలెన్ని చెప్పినా..." అని తెలుగులో ఏదో ముతక సామెత వున్నది హరియానా శాసన సభ్యుల ధోరణి చూస్తే ఈ సామెత జ్ఞాపకం వస్తున్నది.

హరియానాలో కొత్త ప్రభుత్వం ఏర్పడి పట్టుమని ఆరునెలలు కాలేదు అప్పుడే అక్కడ చరిత్ర పునరావృతమౌతున్నదా? రానురాను మన రాజకీయరంగంలో నీతికి, నిజాయితీకి, నిలకడకు స్థానం మృగ్యమౌతున్నదా?

1967 ఎన్నికల తరువాత శ్రీ బి డి శర్మ ముఖ్యమంత్రి అయితే, ఆయన పట్ల వ్యక్తిగత కార్పణ్యంతో రావు బీరేంద్రసింగ్ మరికొందరితో కలిసి కాంగ్రెసునుంచి వైదొలగి ప్రతిపక్షంలో చేరి, ముఖ్యమంత్రి పదవిని స్వీకరించాడు ఆయన ప్రభుత్వాన్ని పడగొట్టే వరకు శ్రీ బి డి శర్మ నిద్రపోలేదు. తరువాత మధ్యంతరపు ఎన్నికలు జరగగా తిరిగి కాంగ్రెసు అధికారంలోకి వచ్చింది కొత్త ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్‌ను శ్రీ బి. డి శర్మ ఆశీర్వదించినట్టే కనిపించాడు బహుశా ఆయన తన కనుసన్నలలో మెలగడం లేదని కాబోలు, శ్రీ బన్సీలాల్ ప్రభుత్వంపై శ్రీ శర్మ కత్తి కట్టాడు తన అనుచరులు పదహారు మంది బన్సీలాల్ ప్రభుత్వాన్ని సమర్థించబోవడం లేదని ఆయన మొన్న ప్రకటించాడు ఒకప్పటి తన తీవ్ర ప్రత్యర్థి అయిన-లోగడ తన ప్రభుత్వ పతనానికి ప్రధాన కారకుడైన-రావు బీరేంద్రసింగ్‌తో చేతులు కలిపి, ముఖ్యమంత్రి కావాలని శ్రీ శర్మ ప్రయత్నిస్తున్నాడు. నీతిమాలిన అవకాశవాదానికి ఇంతకంటె నిదర్శనం మరేమి కావాలి?

మధ్యంతరపు ఎన్నికలు జరిగితే హరియానాలో పార్టీల మార్పిడులు జరగవని, రాష్ట్రానికి సుస్థిరత్వం ఏర్పడగలదని ఆశించడం జరిగింది కాని, పరిస్థితి యథాప్రకారంగానే తయారైనది 81 మంది సభ్యులుగల హరియానా అసెంబ్లీలో సంయుక్త విధాయక్‌దళ్‌లో 42 మంది సభ్యులు వున్నారట అంటే మూడు వోట్ల మెజారిటీ అన్నమాట ఇలాంటి పక్షానికి మంత్రివర్గ నిర్మాణావకాశమిస్తే, అది ఎన్ని రోజులు నిలబడుతుంది? "ఆయారాం, గయారాం" ఉదంతం పునరావృతం కాదా? శాసన సభ్యుల "పక్ష చంక్రమణం" మరింత అధికం కాదా? కొన్ని రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడంవల్ల ఇటీవల పార్టీల ఫిరాయింపుల తీవ్రత తగ్గింది. ఇప్పుడు హరియానా ఉదంతంతో పార్టీల ఫిరాయింపుకు తిరిగి ప్రాణప్రతిష్ఠ జరగడం తథ్యం ఔను, మరి? పార్టీని మార్చినంతనే "గగనకుసుమ" మనుకున్న మంత్రివదవి సునాయాసంగా చేతిలోకి వస్తుంటే, పదవీ వ్యామోహపరులకు అంతకంటె కావలసిందేమున్నది? మరి, ఒక ప్రజాస్వామిక సంప్రదాయం ప్రజాస్వామ్యం మూలవ్యవస్థకే హానికరంగా పరిణమించినప్పుడు దాన్ని తాత్కాలికంగా పాటించకపోయినంత మాత్రాన తప్పేమున్నది?

ఇక హరియానాలో ఏమి జరుగనున్నది? అసెంబ్లీ తన పట్ల అవిశ్వాసం ప్రకటిస్తే, బన్సీలాల్ ప్రభుత్వం రాజీనామా చేయవచ్చు అప్పుడు మెజారిటీ వున్నదని చెప్పుకునే "కలగూర గంప" పక్షానికి మంత్రివర్గ నిర్మాణావకాశాన్ని గవర్నర్ యివ్వవచ్చు అది ప్రజాస్వామిక సంప్రదాయమే కాని, అలా చేస్తే, పార్టీలు మారేవారికి మరింత ప్రోత్సాహం లభించదా? ఈ పరిస్థితిని నిరోధించడానికి ఒక్కటే మార్గం కానవస్తున్నది. బన్సీలాల్ మంత్రివర్గం రాజీనామా చేస్తే, సంయుక్త విధాయక్ దళానికి అవకాశమివ్వకుండా రాష్ట్రపతి పాలనను విధించడమే సముచితం కాగలదు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమైన సంప్రదాయంగా కానరావచ్చు. కాని, ప్రజాస్వామ్య వ్యవస్థకే హానికరంగా పరిణమించిన పార్టీల మార్పిడులను నిరుత్సాహపరచడానికి ఇది చేయక తప్పదు

ఏమైనా, పార్టీల మార్పిడులను నిరోధించడానికి ఇకనైనా తీవ్ర చర్యలు తీసుకొనకపోతే అది కాంగ్రెసు ప్రభుత్వమైనా, కాంగ్రెసేతర ప్రభుత్వమైనా దాని బతుకు దినదినగండంగానే వుంటుంది దానితో చెలగాటమాడడానికి పదవీ వ్యామోహపరులకు, పర్మిట్ల వేటగాళ్ళకు కావలసినంత అవకాశం లభిస్తుంది. ఈ పరిస్థితిని అరికట్టకపోతే ఎన్ని మధ్యంతరపు ఎన్నికలు జరిగినా మనదేశానికి భవిష్యత్తు లేదు; మన ప్రజాస్వామ్యానికి భవితవ్యం లేదు

మావో భక్తులు

కేరళలో ఇటీవల పోలీసు స్టేషన్లపై ఉగ్రవాదులు-లేదా, మావో భక్తులు - జరిపిన దాడుల తీవ్రత ప్రస్తుతానికి తగ్గినట్టు కనిపించవచ్చు ఆ దాడులకు బాధ్యులైన వారిలో ముఖ్యులు కొందరు పోలీసులకు పట్టుబడి వుండవచ్చు. కాని, ఈ దాడులకు నాయకుడైన కున్నికాల్ నారాయణన్ మొన్న పోలీసులతో స్వయంగా చెప్పినట్టు, ఈ విప్లవం "తాత్కాలికంగానే" విఫలమైనది. కేరళలోను, మన రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలోను ఉగ్రవాదులు జరుపుతున్న దాడుల స్వరూపాన్ని బట్టి ఇవి పూర్వనిర్ణీత పథకం ప్రకారం జరుగుతున్నట్టు సుస్పష్టం కాగలదు.

ఆయుధాలను, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకొనడమే పోలీసు స్టేషన్లపై తమ దాడిలోని లక్ష్యమని కున్నికాల్ నారాయణన్ చెబుతున్నాడు ఈ దాడులను నిర్వహించడానికి తాము ఎప్పుడెప్పుడు, ఎక్కడెక్కడ రహస్య సమావేశాలు జరిపిందీ అతడు వెల్లడించాడు కూడా కాగా, ఈ దాడులు యాదృచ్ఛికంగా జరిగినవని భావించడం పొరపాటు

ఈ ఉగ్రవాదులలో ఒకరికి ఢిల్లీలోని చైనా దౌత్యోద్యోగి లేఖలు వ్రాసినట్టు కూడా మొన్న బయటపడింది కొంతకాలంగా ఇండియాలోని ఉగ్రవాదులను విప్లవానికి పురికొల్పుతూ చైనీస్ రేడియో ప్రకటనలు చేయడం బహిరంగ విషయమే దీన్నిబట్టి ఈదాడుల వెనుక చైనా అదృశ్యహస్తం కూడా వున్నట్టు సుస్పష్టమే. కేరళలో జరుగుతున్న ఈ దాడులను గురించి పీకింగ్ రేడియో ఎప్పటికప్పుడు వివరాలను ప్రకటిస్తున్నది వీటిపట్ల అది హర్షాన్ని ప్రకటిస్తున్నది భారత దేశంలోని భూస్వాముల పెత్తనాన్ని సహించలేక రైతులు, కార్మికులు తిరుగుబాటు చేస్తున్నారని పీకింగ్ రేడియో అభూత కల్పనలు ప్రచారం చేస్తున్నది. అన్నింటికంటె విశేషమేమంటే, కేరళలో జరుగుతున్న దాడుల విషయం ప్రక్కనేవున్న రాష్ట్రాలకంటె ముందుగా అతి వివరంగా పీకింగ్‌కు తెలిసిపోతున్నది. ఇది ఎలా జరుగుతున్నది? చైనాలో జరుగుతున్న అనేక సంఘటనల వివరాలు మనకు చాలా రోజులకు కాని తెలియరావడమేలేదు కొన్ని సంఘటనలు మనకు తెలియడమేలేదు. మరి భారత దేశంలో ఎక్కడో నైరుతి మూలవున్న కేరళలో జరుగుతున్న ఈ సంఘటనల వివరాలు పీకింగ్‌కు ఎప్పటికప్పుడు అంత త్వరగా తెలుస్తున్నవంటే పీకింగ్‌కు ఇక్కడి దాని ఏజంట్లకు మధ్య రహస్య సంబంధాలు పటిష్ఠంగా వున్నట్టు స్పష్టం కావడం లేదా?

వాస్తవ పరిస్థితి ఇలా వుండగా, ఈ అరాజక చర్యలను కేంద్ర ప్రభుత్వం దాని హోమ్ మంత్రి ప్రోత్సహిస్తున్నారని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఏ కె. గోపాలన్ చెప్పడం మసిపూసి మారేడుకాయ చేయడమే కాగలదు. దీన్నిబట్టి అతివాద కమ్యూనిస్టు పార్టీ రాజకీయాలు ఏ స్థాయికి దిగజారినవో కూడా వూహించవచ్చు విచిత్రమేమంటే, శ్రీ గోపాలన్ అదే ప్రకటనలో ఈ దాడులకు తప్పుదారి పట్టిన ఉగ్రవాదులే కారణమని మరొక ప్రక్క అనడం! ఈ స్వవచన వ్యాఘాతం వల్లనే మార్క్సిస్టు పార్టీ నాయకుని ఆలోచన ఏ ధోరణిలో నడుస్తున్నదో అర్థం చేసుకోవచ్చు.

ఈ దేశద్రోహకర చర్యలను గురించి ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు జరిపించి, వాటిని నిరోధించడానికి తీవ్రచర్యలు తీసుకొనకపోతే గోటితో గిల్లితే పోయేదానికి గొడ్డలి అవసరమౌతుంది ఈ విషయంలో ఎంత అశ్రద్ధ జరిగితే ఎంత ఆలస్యం జరిగితే మనం చెల్లించవలసిన మూల్యం అంత అధికం కాగలదు.

నాగర్‌కోయిల్ ఉపఎన్నిక:

డి. ఎం. కె. అభ్యర్థనకు మార్క్సిస్టుల తిరస్కృతి

తమకు అనుకూలంగా పోటీనుంచి స్వతంత్ర పార్టీ ఉపసంహరణ సాధించాలని విజ్ఞప్తి

మధురై, డిసెంబర్ 10—

నాగర్‌కోయిల్ పార్లమెంటరీ ఉపఎన్నికలో పోటీనుంచి తమ అభ్యర్థిని ఉపసంహరించుకొనాలన్న పాలకపక్షం డి ఎం. కె. అభ్యర్థనను నేడు తమిళనాడు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర సంఘం తిరస్కరించింది

మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర సంఘం అత్యవసర సమావేశాన్ని జరిపి, పార్లమెంటరీ ఉపఎన్నికలో పోటీ చేయాలన్న తన నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ తీర్మానించింది.

పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ పి. రామమూర్తి విలేకరులతో ఈ విషయాన్ని తెల్పుతూ, తమ పార్టీ అభ్యర్థికి అనుకూలంగా స్వతంత్రపార్టీ అభ్యర్థిని ఉపసంహరించుకొనేటట్టు చూడాలని డి.ఎం.కె, నాయకులకు పార్టీ విజ్ఞప్తి చేసినట్టు తెలియజేశారు.

శ్రీ కామరాజ్‌చే 11న నామినేషన్ దాఖలు

నాగర్‌కోయిల్, డిసెంబర్ 10— మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ విన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, నాగర్‌కోయిల్ పార్లమెంటరీ ఉప ఎన్నికలో పోటీచేసే విమిత్తం డిసెంబరు 11వ తేదీన నామినేషన్ దాఖలుచేయగలనని ప్రకటించాడు.

శ్రీ కామరాజ్ విన్న ఇక్కడికి రాగానే స్థానిక కాంగ్రెసు నాయకులతో, కార్యకర్తలతో ఎన్నికల ప్రచార కార్యక్రమంగురించి చర్చలు జరిపారు.

స్థానిక హోలీక్రాస్ కాలేజి విద్యార్థినులు నల్లచు శ్రీ కామరాజ్‌ను కలుసుకొని. ఆయన తరపున ప్రచారం చేయడానికి స్టూడెంట్ కాంగ్రెసు విద్యార్థినీ విభాగాన్ని ఏర్పాటుచేసినట్టు తెలియజేశారు. తమపట్ల గౌరవాభిమానాలు ప్రదర్శిస్తున్నందుకు వారికి శ్రీ కామరాజ్ కృతజ్ఞత తెలియజేశారు.

హుమయూన్ కబీర్ సభలో గల్లంతు

ఎవరో బాణసంచా విసరగా ఆయనకు గాయాలు

మిడ్నపూర్, డిసెంబర్ 10—లోక్‌దళ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ మొన్న ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూండగా ఎవరో బాణసంచా విసరడం వల్ల గాయపడినాడు.

ఆయనను వెంటనే స్థానిక ఆస్పత్రిలో చేర్చారు.

ఈ గాయం ప్రమాదకరమైనది కాదని జిల్లా అధికారులు చెప్పారు.

యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వం కార్యకలాపాలను ప్రొఫెసర్ కబీర్ విమర్శిస్తుండగా ఆయనను ఖండిస్తూ కొంతమంది బిగ్గరాలు చేశారు.

ఒక వ్యక్తి వేదికపైకి బాణాసంచా విసరడంతో ఆయన గాయపడినాడు, ఈ సందర్భంలో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

జాతీయ ప్రాతిపదికపై యూనియన్‌ల నిర్ణయం

బ్యాంకింగ్ పరిశ్రమలో కార్మిక సంఘాలపై పరిశీలక బృందం నిఘారసు

న్యూఢిల్లీ, డిసెంబర్ 10— బ్యాంకింగ్ ఒకేరకం సర్వీసు విభాగాలలోవున్న అఖిలభారత పరిశ్రమ కనుక మెజారిటీ యూనియన్‌లను అఖిలభారత ప్రాతిపదికపై నిర్ణయించాలని జాతీయ లేబర్ కమిషన్ నియమించిన పరిశీలకబృందం సూచించింది.

ఈ పరిశీలక బృందానికి రిజర్వ్ బ్యాంకి డిప్యూటి గవర్నర్ శ్రీ బి ఎన్. అదార్కర్ నాయకత్వ వహించారు.

సమష్టి వ్యాపార సంస్థలలో ఒకే ఒక యూనియన్‌లో సంప్రతింపులు జరగాలని అట్టి యూనియన్ మెజారిటీ యూనియన్ అయివుండాలని బృందం సూచించింది. ఈయూనియన్ మాత్రమే ఎట్టి ఒడంబడిక అయినా నిర్వహించేటట్టువుండాలని బృందం పేర్కొన్నారు.

ఒకటి కంటె ఎక్కువ యూనియన్లతో సంప్రతింపులు జరిపినందున అంగీకారం కుదరడంలో పెక్కుచిక్కులు ఎదురుకాగలవు. ఒకటికంటె ఎక్కువ యూనియన్లకు గుర్తింపు ఇచ్చినందువల్ల సక్రమంగా జరిగే సంప్రతింపుయ పెక్కుచిక్కులకు లోను కావాలని వస్తుందని పరిశీలకబృందం అభిప్రాయపడింది.

స్టేట్‌బ్యాంకి ఆఫ్ ఇండియాలో ఒకేఒక యూనియన్‌ను గుర్తించినందువల్ల ప్రవర్తనా నియమావళిని నిర్ణయించడం సులభమైనదని, మిగతా వాణిజ్య బ్యాంకులలో ఒకటి కంటె ఎక్కువ యూనియన్ గుర్తింపు పొంది వున్నందున ప్రవర్తన నియమావళి నిర్ణయించడం కష్టమైనదని పరిశీలకబృందం విశదపరచింది.

ఇండియాలో తయారైన తొలి యుద్ధనౌక "నీలగిరి" జలప్రవేశ మహోత్సవం ఆవిష్కారార్థం డిసెంబర్ 15వ తేదీన విడుదల కానున్న 20 పైసల తపాలా బిళ్ళ

జీవితభీమాఉద్యోగుల కరవుభత్యం సమస్య

సంస్థ నిర్ణయం నిలుపుదలచేస్తూ బొంబాయి హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వు

బొంబాయి, డిసెంబర్ 10— జీవిత బీమా సంస్థకు చెందిన మూడవ, నాల్గవ తరగతి ఉద్యోగులకు చెల్లిస్తున్న తాత్కాలిక నెలవారీ కరవుభత్యాన్ని ఉపసంహరిస్తూ ఆ సంస్థ చేసిన నిర్ణయాన్ని అమలు జరపకుండా బొంబాయి హైకోర్టు తాత్కాలిక ఉత్తరువులు యిచ్చింది.

శ్రీ వి. వి. సి. గోపాలకృష్ణన్, మరి ఒకరు కలసి దాఖలుచేసిన పిటీషన్‌పై బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ తుల్జాపుర్‌కార్ ఈ ఉత్తరవు యిచ్చారు.

ఆ విధంగా ఉపసంహరించేందుకు తలపెట్టడం అంతకుముందు చేసుకొన్న ఒప్పందాన్ని అతిక్రమించడమేనని వారు తమ పిటిషన్‌లో తెలియజేశారు.

ఆ పిటిషన్‌ను విచారించి, తీర్పు చెప్పేవరకు ఈతాత్కాలిక ఉత్తరవు అమలులో వుంటుంది. అప్పటి వరకు మామూలు ప్రకారం చెల్లిస్తూ వుండాలి.

పిటిషన్‌పై విచారణ డిసెంబర్ పదిహేడవ తేదీన జరుగుతుంది.

అఖిలభారత విద్యా మహాసభ డిసెంబర్ 27 నుంచి 31 వ తేదీవరకు జైపూర్‌లో జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరవుభత్యం హెచ్చింపు

ముఖ్యమంత్రినుంచి హామీని పొందాలని శాసనమండలిలో ప్రతిపక్షం విఫలయత్నం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ డిసెంబర్ 10—

కేంద్ర ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా కరవుభత్యం హెచ్చించాలన్న అంశంపై ముఖ్యమంత్రినుంచి నిర్దిష్టమైన హామీని పొందడానికి శాసనమండలిలో ప్రతిపక్షాలు తీవ్రంగా ప్రయత్నించి విఫలమైనాయి.

ప్రశ్నోత్తరాల కాలంలో ప్రతిపక్షాల నుంచి వచ్చిన అసంఖ్యాకమైన అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ రాష్ట్ర ఆర్థికస్థితి ప్రస్తుతం ఏమాత్రం బాగులేదని పేర్కొన్నారు.

తమ ఉద్యోగుల కరవుభత్యం పెంపుదల గురించి ప్రభుత్వం పరిశీలిస్తూనే వున్నదని ఆర్థికస్థితి అనుమతించినప్పుడు తప్పక పెంచగలమని ఆయన స్పష్టపరచారు.

అయితే ప్రభుత్వ ఆర్థికస్థితి ఎప్పుడు మెరుగుపడెదీ తాను చెప్పజాలనని ఆయన అన్నారు.

ప్రధాన ప్రశ్నకు శ్రీయుతులు జె. యజ్ఞనారాయణ, ఎం. గిరిధరరావు, ఎస్. రామకృష్ణయ్య, ఎస్. టి. పి. వి. కూర్మాబాయ్‌లు కలిసి అడిగారు.

ఇటీవలి కొద్ది నెలల కాలంలోను ధరల సూచిక పెరిగిన విషయం ప్రభుత్వం గమనిస్తున్నదని, అయితే కేంద్రం తాను ఉద్యోగులకు ఇటీవల కరవుభత్యం తిరిగి పెంచిన విషయం కూడా గమనిస్తూనే వున్నదని ముఖ్యమంత్రి వివరించాడు.

అయితే ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితి ఏ మాత్రంసంతృప్తికరంగా లేదని కేంద్రానికి బుణాలు చెల్లింపవలసి వున్నదని అందువల్ల ఇప్పుడు తాము ఏమీ చేయజాలమని ఆయన అన్నారు.

ప్రస్తుతం ప్రావిడెంట్ ఫండ్ క్రింద తీసుకుంటున్న దానిని రొక్కం రూపేణా కరవుభత్యంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించగలదా అన్న శ్రీ గిరిధరరావు, శ్రీ వి. పి. రాఘవాచారిగార్ల ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రస్తుత విధానమే ఉద్యోగులకు లాభదాయకమని ఆయన పేర్కొన్నారు.

నిజలింగప్ప జన్మదినోత్సవం

(1 వ పేజీ తరువాయి)

ఒక్క కాంగ్రెసు పార్టీయే కాదు— అన్ని పక్షాలవారు ఈ సమస్యలను సూత్రకోణాలనుంచి చూడాలి" అని ఆయన అన్నాడు.

"తాను కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్న రోజులలో ఈ సమస్యల పరిశీలనకు కొత్త దృక్పథాన్ని ఎలా ఇవ్వదమా" అని అలోచించానని ఆయన చెప్పాడు.

"ఆంధ్రలోని మారుమూల పల్లెటూరులో కూర్చుని ఆలోచించి నేను ఒక నిర్ణయానికి వచ్చాను. వృద్ధులు, యువకులకు ప్రత్యేకమైన అవకాశాలు ఇస్తేనేకాని ఇది సాధ్యం కాదని నేను అనుకున్నాను. వారి శక్తి సామర్థ్యాలను చూపడానికి యువకులకు పెద్దవారు అవకాశమివ్వడం తప్ప పదవులలో వున్న పెద్దవారిని దించడానికి మరొక మార్గం లేదు"అని ఆయన అన్నారు.

"ఇండియాలో రాజకీయాల నుంచి విరమించుకొనడానికి ఎవరు అంగీకరించలేక పోవడం అత్యంత విచారకరం"అని ఆయన పేర్కొన్నారు.

ప్రజా జీవితంనుంచి విరమించాలని శ్రీ నిజలింగప్ప ఇష్టపూర్తిగా కోరుకుంటున్నారు, అయితే బలవంతంగా, పరిస్థితుల వత్తిడిమూలంగా ఆయన కాంగ్రెస్ అధ్యక్షులు కావలసివచ్చింది. ఆయన భార్యా, పిల్లలు కూడా ఆయన ప్రజా జీవితంనుంచి విరమించాలని కోరుకుంటున్నారు.

దాదాపు యాభైమంది మార్క్సిస్టులు తన ఇండిపై చేసిన దాడిలో తగిలిన గాయాలకు కొవెన్‌గోడ్‌లోని ఆసుపత్రిలో కాంగ్రెసు కార్యకర్త మేయన్ మరణించినట్టు తిరువేంద్రం వార్త

పరిస్థితులు ఆయనకు ఆ అవకాశం ఇవ్వలేదు. ఆయన అత్యున్నత వ్యక్తిత్వం గల మనిషి. ఆయన పార్టీని సమర్థవంతంగా నడిపించగలడు. శ్రీ నిజలింగప్ప పదవీకాలంలో సాహసోపేతమైన నూతన విధానాలను గైకొనగలరన్న నమ్మకం నాకున్నది," అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

స్వశక్తిపై ఆధారపడడం నేర్చుకోవాలని శ్రీ నిజలింగప్ప తమ సమాధానంలో చెప్పారు. ఇండియాలో ప్రకృతి సంపద సాంకేతిక విజ్ఞానం అన్ని వున్నాయి. అయినప్పటికి విదేశాలపై ఆధార పడడం తప్పలేదని ఆయన అన్నారు.

దేశంలోని ప్రతివాడు, ఏ పార్టికి చెందిన వాడయినప్పటికి సంకుచిత భావాలను విడనాడి పార్టికి అతీతంగా దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించాడు. అట్టి భావం లేనివాడు సమానత్వం సాధించజాలమని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వపు ఎరువుల దిగుమతి విధానం

రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 10—

ప్రభుత్వ ఎరువుల విధానాన్ని నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనేకమంది కాంగ్రెస్ సభ్యులు విమర్శించారు.

శ్రీ ఏ. జి. కులకర్ణి మాట్లాడుతూ, విచక్షణారహితంగా ఎరువుల దిగుమతి చేసి, విలువైన విదేశీ ద్రవ్యమారకాన్ని ప్రభుత్వం దుడాలా చేస్తున్నదన్నాడు. ఎరువుల అవసరాలను అంచనా వేయడంలో వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సదున్నయం లేదని ఆయన విమర్శించాడు. దేశీయ ఉత్పత్తులకు చెప్పి తగలని విధంగా ఎరువుల విధానాన్ని రూపొందిస్తామని హామీ యివ్వాలని ఆయన కోరాడు.

గృహ నిర్మాణాల, సప్లయి శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఇక్బాల్ సింగ్ సమాధానం చెబుతూ, దిగుమతులు చేసుకునే ముందు ప్రభుత్వం దేశీయ ఉత్పత్తుల విషయంలో ఎప్పుడూ జాగ్రత్తలు తీసుకుంటుందని చెప్పాడు.

ఎరువుల విషయం సంప్రతించడానికి అనేక బృందాలను ఎందుకు పంపవలసి వచ్చిందో తాను తెలుసుకోగోరుతున్నానని, ఎరువులు ఏ మాత్రం అవసరమో స్పష్టమైన అవగాహన ప్రభుత్వానికి లేదా? అని శ్రీ ఎం. వి ధార్వ అడిగారు.

గత రెండు లేక మూడు సంవత్సరాలలో వివిధ దేశాలకు ఆ బృందాలను పంపినట్టు శ్రీ ఇక్బాల్‌సింగ్ చెప్పారు.

వివిధ రకాల ఎరువుల అవసరాలను అంచనావేయడానికి సమన్వయ సంఘం వుండాలని శ్రీ అలీద్ అలీ సూచించాడు.

ఎరువుల అవసరాలను అంచనావేసే బాధ్యత ఆహార మంత్రిత్వ శాఖదని శ్రీ ఇక్బాల్‌సింగ్ చెప్పారు.

ప్రపంచ మార్కెట్‌లో ఎరువుల ధర విలకడగా వుండడంకనుక దీర్ఘకాల ఒప్పందపడిక భారత దేశానికి లాభదాయకం కాదని శ్రీ చిత్తాబసు అన్నారు.

విదేశీ మారకద్రవ్యం లభ్యమైనప్పుడే దీర్ఘకాల ఒప్పందాలను గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని శ్రీ ఇక్బాల్‌సింగ్ చెప్పాడు. దిగుమతిచేసుకునే ఎరువులలో 30 నుంచి 40 శాతం మాత్రమే దీర్ఘకాల ప్రాతిపదికపై దిగుమతి చేసుకోబడుతున్నాయని, మిగిలినవి బహిరంగంగా టెండర్ల ద్వారా దిగుమతి చేసుకోబడుతున్నాయని కూడా మంత్రి చెప్పారు.

తక్కువ ధరకు, దీర్ఘకాల ప్రాతిపదికపై ఎరువును సరఫరా చేస్తామని కొన్ని యూరోపియన్ దేశాలు చేసిన సూచనను ప్రభుత్వం పరిశీలించలేదని శ్రీ నారాయణ పర్మ విమర్శించారు.

ప్రతిది విదేశ మారకద్రవ్యం లభ్యం కావడంపై ఆధారపడి వుందని, మారకద్రవ్యం లభ్యమయ్యే ప్రాంతాలకు ఆ బృందం వెళ్ళిందని శ్రీ ఇక్బాల్‌సింగ్ చెప్పారు.

శ్రీ కులకర్ణి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, టెండర్లు పిలవడం రెండు లేక మూడు నెలకు పరిమితం చేయాలని ఆ బృందం సిఫారసు చేసిందని డిప్యూటీ మంత్రి తెలియజేశారు. ఆ సిఫారసును గురించి ప్రభుత్వం పరిశీలించిందని, దిగుమతి అయ్యే ఎరువులను తక్కువ ధర చెల్లించేందుకు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని కూడా మంత్రి చెప్పారు.

రాష్ట్రాల మధ్య అసమానతలు

ప్రణాళికల వలన పెరుగుతున్నాయని స్వతంత్రపార్టీ సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 10— పంచవర్ష ప్రణాళికలు ప్రాంతీయ అసమానతలను ఎక్కువ చేస్తున్నాయని స్వతంత్రపార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు విమర్శించారు.

ఒరిస్సాకు చెందిన ఏడుగురు స్వతంత్ర పార్టీ పక్ష పార్లమెంటు సభ్యులు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షునికి సమర్పించిన ఎదిపేజీల విజ్ఞప్తి పత్రంలో ఈ విమర్శ చేశారు.

సంపదవంతమైన రాష్ట్రాలు తమ వనరులు పెంచుకోవడానికిగల ఎక్కువ అవకాశాలమూలంగా ధైర్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలుగుతున్నాయని. మరి ఒక ప్రక్కన వేసుకబడిన రాష్ట్రాలు తగినంతగా ఆర్థిక వనరులు లేనందున సమాన అభివృద్ధి పొందలేక పోతున్నాయని వారు ఆ విజ్ఞప్తి పత్రంలో తెలియజేశారు.

భారతదేశంలో 1950-51, 1966-67 సంవత్సరాలలో తలసరి ఆదాయం వరుసగా 269.50 రూపాయలు, 481.50 రూపాయలు పుండగా, ఒరిస్సా రాష్ట్రంలో తలసరి ఆదాయం ఆ రెండు సంవత్సరాలలోను 169.78 రూపాయలకు, 278.80 రూపాయలకు పెరిగిందని వారు తెలియజేశారు.

తమ రాష్ట్రంలోని 35 శాతం జనాభాకు తలకు నెలకు వంద రూపాయలలోపు ఆదాయం వస్తుందని తెలియజేసి, నాల్గవ ప్రణాళికా కాలంలో ప్రైవేటు, ప్రభుత్వ రంగాలలో కలిసి మొత్తం 321 కోట్ల రూపాయలకు బాగా తగ్గించాలని చూడడం ఒరిస్సాలో అభివృద్ధి కార్యక్రమాలకు తీవ్రంగా దెబ్బతగులుతుందని వారు ఆ విజ్ఞప్తి పత్రంలో తెలియజేశారు.

"నీతి-నిజాయితీ గలవారికే ఓటు"

బీహార్ ప్రజలకు శ్రీ జయప్రకాశ్ విజ్ఞప్తి

పాట్నా, డిసెంబరు 10— వచ్చేపదవ్యంతర ఎన్నికలలో పార్టీ, కులవిచక్షణ లేకుండా నీతి, నిజాయితీ కలిగిన అభ్యర్థులకే తమ ఓటను యివ్వవలసిందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ బీహార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

పార్టీలను మార్చిన వారికి ఓటు చేయవద్దని కూడా ఆయన చెప్పాడు.

నిన్న ఇక్కడ ఆయన ప్రోత్సాహంతో ఏర్పాటు చేయబడిన పౌరుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ నారాయణ్ ఈ విషయం చెప్పారు.

మధ్యంతర ఎన్నికలలో ఓటర్లకు విజ్ఞానం కలిగించేందుకు రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాన్ని రూపొందించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ముజఫర్‌పూర్ జిల్లా బోర్డు మాజీ అధ్యక్షులు శ్రీ రత్నేశ్వరినందన్ సిన్హా సమావేశానికి అధ్యక్షత వహించారు.

వ్యవసాయ అభివృద్ధిలో వాణిజ్య బ్యాంకుల పాత్ర

బొంబాయి సదస్సులో సూచనలు

బొంబాయి డిసెంబరు 10—ప్రతి రాష్ట్రంలను అభివృద్ధికి అవకాశమున్న కొన్ని వ్యవసాయ ప్రాంతాలను ఎన్నికచేసి, అన్నిరకాలుగా వాటి అభివృద్ధిని తీవ్రవరచేందుకు కోవరేటివ్ బ్యాంకులు, ఇతర సంస్థల కార్యక్రమంతో తమ కార్యక్రమాలను సమన్వయ పరచడంద్వారా అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించే విధానాన్ని వాణిజ్య బ్యాంకులు అనుసరించాలని ఇక్కడి మూడు రోజులుగా జరుగుతున్న ఉన్నత స్థాయి సదస్సులో ఒక నిర్ణయానికి వచ్చారు.

ఈ సదస్సును రిజర్వుబ్యాంకి ఏర్పాటు చేసింది. ప్రముఖ బ్యాంకర్లు, ఇతర నిపుణులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

సదస్సు కార్యక్రమాలను ముగిస్తూ, రిజర్వుబ్యాంకి డిప్యూటీ గవర్నరు శ్రీ బి. ఎన్ అదార్కర్ ప్రధాన వాణిజ్య బ్యాంకులు ఈ కార్యక్రమాన్ని అమలు జరపడంలో ముందుకు వస్తాయనే ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

భారతదేశంవంటి వర్తమాన దేశంలోని ప్రతి బ్యాంకి, ఒక అ

అమెరికా ప్రతినిధులతో సైగాన్ శాంతి బృందం నాయకుని సమాలోచనలు

పారిస్, డిసెంబర్ 10—

క్రొత్తగా ఇక్కడికి వచ్చిన దక్షిణ వియత్నాం ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఫామ్‌డాంగ్‌లామ్ నిన్న అమెరికన్ ప్రతినిధులతో ప్రాథమిక చర్చలు జరిపారు

అయితే, అదిలో ప్రకటించిన విధంగా శ్రీ అవెరెల్‌హారిమన్ ఈ సమావేశంలో పాల్గొనలేదు. ఆయన ఎందుకు హాజరు కాలేదో అమెరికన్ అధికారులు వివరించ లేదు. సమావేశం జరుగుతుండగా శ్రీ హారిమన్ తన ఆఫీసులో వుండి ఏదో పనిమీద కాస్సేపటి మాత్రం వారు చెప్పారు.

ఈ సమావేశం ఉద్దేశం శ్రీహారిమన్‌కు, దక్షిణ వియత్నాం ప్రతినిధి వర్గం నాయకునికి మధ్య సాన్నిహిత్యాన్ని సాధించ డమేనని అధికారులు చెబుతూ వచ్చారు.

ఈ సమావేశం ప్రారంభమై ఒక గంట సేపు జరిగిన తర్వాత అమెరికన్ దౌత్య ప్రతినిధులుగా శ్రీ హారిమన్ సహచరుడు శ్రీ సైరస్‌వాన్స్, ఉప విదేశాంగ మంత్రి శ్రీ ఫిలిప్ హాబీబ్ ప్రభృతులు హాజరైనట్టు అమెరికన్ అధికారులు వెల్లడించారు.

సైగాన్ ప్రతినిధులుగా అమెరికాలో దక్షిణ వియత్నాం రాయబారి శ్రీ బుయి డియమ్, దౌత్య వర్గ నాయకుడు శ్రీ గుయెన్ వాన్ అన్ కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు

వియత్నాం ప్రాథమిక శాంతి చర్చలు జరిగిన సమయంలో శ్రీ లామ్ ఇక్కడ సైగాన్ ప్రధాన పరిశీలకుడుగా వున్నారు. నవంబర్‌లో శాంతి చర్చలు జరిగినప్పుడు శ్రీ లామ్‌కు, అమెరికన్‌లకు మధ్య అపోహలు కలిగినట్టు విస్తృతమైన వదంతులు వ్యాపించాయి. శ్రీ హానోయ్‌తో సమగ్ర చర్చలు జరపడానికి కుదుర్చుకున్న ఒప్పందాన్ని గురించి తనకు సరిగా తెలియజేయ లేదని శ్రీ లామ్ అభిప్రాయపడ్డారు.

దక్షిణ వియత్నాంతో శ్రీ లామ్ పరిమైన వార్తా సంబంధాలను కలిగి వుండక, వాషింగ్టన్, సైగాన్‌ల చర్చలు రాజధాని స్థాయిలో జరిగినందున శ్రీ లామ్‌కు అపోహలు కలిగివుండవచ్చునని అమెరికన్‌లకు సన్నిహితులైన దౌత్యవర్గాలు తెలియజేశాయి.

నిన్న చర్చలు అమెరికన్ ఎంబసీలో జరిగాయి, సమావేశం అనంతరం శ్రీ లామ్ విలేకరులతో మాట్లాడుతూ, రెండుగంటల పాటు జరిగిన చర్చలు అత్యంత ఉపయుక్తమైనవని చెప్పారు, అయితే, అమెరికా, దక్షిణ వియత్నాంల మధ్య అపోహలు తొలగినవో లేదో ఆయన తెలియజేయలేదు.

నాలుగునెలల సమావేశం జరగడం "ఎడుటి పక్షంపై" ఆధారపడివుంటుందని ఆయన అన్నారు.

అమెరికన్‌లతో తిరిగి పరిశీలనాత్మక సమావేశం జరుగుతుందా అని ప్రశ్నించగా, అవసరమైతే జరుగుతుందని ఆయన బదులు చెప్పారు.



గుంటూరుజిల్లా పంచాయతీరాజ్ మండలి సమావేశంలో మద్య నిషేధ శాఖామంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు ప్రసంగిస్తున్న దృశ్యం

బహిరంగ ప్రకటన

సికిందరాబాద్ రెజిమెంటల్ బజారులోని, కేవలం సికిందరాబాద్, గాంధీ హాస్పిటల్‌కు మాత్రమే చెందిన 5333 మరియు 5214 నెంబర్లుగల ఇండ్లను ఎవరో అనధికార వ్యక్తి అమ్మివేయ ప్రయత్నిస్తున్నాడని ఇటీవలే నా దృష్టికి వచ్చినది, పైన చెప్పిన ఇండ్లు స్వర్గీయ శ్రీమతి ఎస్.వి. సుశీలకు యిదివరకు చెందినట్టివి. సికిందరాబాద్‌లోని కె. ఇ. ఎం. హాస్పిటల్ (న్యూ గాంధీ హాస్పిటల్)కు ది. 29-12-1933 తేదీగల చివరి వీలునామాలో ఆ యిండ్లను (ఇతర ఆస్తులతో) వ్రాసియిచ్చి హాస్పిటల్ సూపరింటెండెంటును పై చెప్పిన వీలునామాయొక్క కార్యనిర్వాహకురాలుగా నియమించిరి. ఆమె మరణానంతరం సదరు ఇండ్లు సదరు ఆస్పత్రికిందనే వున్నవి. అందుచేత పై చెప్పిన ఇండ్లకు గాంధీ హాస్పిటల్ మాత్రమే స్వంతదారు మరియు దానికి మాత్రమే వచ్చిన ఇండ్లను అమ్ముటకు హక్కు గలదు. 1965 సంవత్సరంలో మొట్టమొదటి సారిగా సదరు ఇండ్లపై క్లెయిముచేసిన శ్రీ ఎమ్. ఆర్. పురుషోత్తం అనే వ్యక్తి "దక్కన్ క్రానికల్"లో ఒక నోటీసు ప్రకటించగా దానిని సదరు హాస్పిటల్ వెంటనే విరాకరించి, స్వర్గీయ శ్రీమతి ఎస్. వి. సుశీల యొక్క ఏ ఇతర ఆస్తులు లేక పైన చెప్పిన ఇండ్లకు సంబంధించి శ్రీ ఎమ్.ఆర్. పురుషోత్తం లేదా ఏ యితర వ్యక్తులతో వ్యవహరించకూడదని ప్రజలకు హెచ్చరిక చేయబడింది. ఇటీవల మరల ఒక ప్రయత్నం జరగడంవల్ల పైన చెప్పిన వాస్తవాలను ప్రజలకు మరల తెలియపరుస్తూ, సదరు ఇండ్లకు సంబంధించి ఏ యితర వ్యక్తులతో వ్యవహరించరాదని, అట్లు వ్యవహరించినవో కలుగు ఇబ్బందులకు వారు మాత్రమే బాధ్యులని, ఏ హక్కులను వారు పొందజాలరని హెచ్చరించడమైనది.

ఎమ్. ఆర్. వి. స్వామి,
సూపరింటెండెంటు,
గాంధీ హాస్పిటల్, సికిందరాబాద్,
(ఎ. పి.) ది. 5-11-1968.

టెండరు నోటీసు

ఈ క్రింద సుదహరించిన నాలుగు జిల్లా పరిషత్ పాఠశాలలకు సైన్సు పరికరములు సప్లైచేయుటకు సీలుచేసిన టెండర్లు గుంటూరు జిల్లా పరిషత్ కార్యదర్శి గారిచే ది. 26-12-68న మగలు గం. 4-00ల వరకు తీసుకొనబడును.

1. జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూలు, వేటపాలెం
2. జిల్లా పరిషత్ హైస్కూలు, మందేపూడి
3. జిల్లా పరిషత్ హైస్కూలు, దొప్పలపూడి
4. జిల్లా పరిషత్ హైస్కూలు చెల్లచెఱువు

టెండరు షెడ్యూలు, షరతులు వగైరాలు రు. 10-20 న.పై. చెల్లించిన వారికి ది. 23-12-68 తేదీ వరకు జిల్లా పరిషత్ కార్యాలయమునందు యివ్వబడును.

(సం) జి. వి. రెడ్డెయ్య
కార్యదర్శి,
గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయము

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ, భద్రాచలం నార్త్ డివిజను అటవీ ఫల సాయము (కూపులు)

వేలం నోటీసు

భద్రాచలం నార్త్ ఫారెస్టు డివిజనులోని 1966-67, 1967-68 మరియు 1968-69 సంవత్సరం తాలూకు మిగిలియున్న కట్టె కూపులు చేరను కూపులు, ప్లాంటేషను కూపులు మరియు ఏపిచెట్లు సుమారు 307 cum 3500 ఘ.అ. గలవి మరియు 1454 కేజీలు జీడిగింజలును ది 24-12-1968 సంవత్సరము భద్రాచలం నార్త్ డివిజను జిల్లా ఫారెస్టాఫీసరు వారిచే భద్రాచలం నార్త్ డివిజను ఆఫీసువద్ద బహిరంగముగా వేలము వేయబడును. వేలము వేయబడు కూపులు మరియు యితర వివరములు భద్రాచలం నార్త్ డివిజను జిల్లా ఫారెస్టాఫీసరు వారి నుండి పొందవచ్చును.

(సం) ఎస్ చంద్రపాల్,
జిల్లా ఫారెస్టాఫీసర్,
30-11-68. భద్రాచలం, నార్త్

కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంస్థల కార్యక్రమాలు

స్పష్టంగా నిర్వచించాలని ఢిల్లీ సమావేశంలో అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 10—

కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంస్థల కార్యక్రమాలను, అవి పనిచేసే ప్రాంతాలను స్పష్టంగా నిర్వచించాలని నిన్న ఇక్కడ జరిగిన ఆర్థిక సంస్థల ప్రతినిధుల సమావేశం స్థూలంగా అభిప్రాయపడింది.

అందుమూలంగా వాటి కార్యక్రమాలలో గందరగోళం ఏర్పడకుండా, ఆర్థిక దుబారా జరగకుండా చూడడానికి వీలుకలుగుతుందని కూడా ఆ సమావేశంలో అభిప్రాయపడ్డారు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

నాల్గవ ప్రణాళికా కాలంలో ఆర్థిక సంస్థల పని విధానానికి నిర్దేశక సూత్రాలను రూపొందించే ఉద్దేశ్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ ఆర్థిక సంస్థలకు మొండి సూత్రాలను ఏర్పాటుచేయకూడదని అంగీకరిస్తూనే, భారీ, పెద్ద పరిశ్రమలకు కేంద్ర సంస్థలు, మధ్యరకం, లఘు పరిశ్రమలకు రాష్ట్ర ఆర్థిక సంస్థలు ఆర్థిక సహాయం చేయాలని భావించారు.

సమావేశానికి హాజరైన వారిలో ప్రణాళికా సంఘం సభ్యులు శ్రీ ఆర్. వెంకట్రామన్, రిజర్వు బ్యాంకు, జీవితబీమా సంస్థ, స్టేట్‌బ్యాంకు, యూనిట్ ట్రస్టు, పారిశ్రామిక ఆర్థిక సంస్థల అధ్యక్షులు, రాష్ట్ర ఆర్థిక సంస్థ, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థల ప్రతినిధులు కూడా వున్నారు.

నక్సలైట్స్ విడిచి పెట్టిన మరికొన్ని ఆయుధాలు

కొట్టియూరు అడవినుంచి పోలీసులస్వాధీనం

మనన్‌తోడి, డిసెంబర్ 10—

కొట్టియూర్ అడవులలో ఉగ్రవాదులు విడిచిపెట్టి పోయినట్టు భావించబడుతున్న కొన్ని ఆయుధాలను మొన్న సాయంత్రం పోలీసులు స్వాధీనంచేసుకొన్నారని ఇక్కడకు అందిన అధికార సమాచారం వలన తెలుస్తున్నది.

పోలీసులు స్వాధీనపరచుకొన్న వాటిలో నాలుగు తుపాకులు, కొన్ని బుల్లెట్లు, భారీ కార్‌ట్రిడ్జిలు, రెండు ఇతర పోలీసు యూనిఫారాలు, పొరదుస్తులు "మ్యాజిక్ పేపింగ్స్ బ్యాంక్" (ఏళ్లలు డబ్బులు దాచుకొనేపెట్టె) తదితర వస్తువులు ఉన్నాయి.

ఆ అడవులోనే మరికొన్ని ఆయుధాలను విప్లవోహులు దాచిపెట్టి వుంటారని నమ్మకం.

పైనాడ్ అడవులో మొన్న ఆరవ తేదీ నుంచి 50 మైళ్ళ పొడవున అన్వేషణ సాగించిన పోలీసు బృందం నిన్న రాత్రి తిరిగి వచ్చింది

పూల్‌వల్లి దాడుల సందర్భంలో పట్టుబడిన చెల్లప్పన్, శంకరన్ మాస్టర్ అనే వారిని కూడా ఈ అన్వేషణకు వెంట పెట్టుకొని వెళ్లారు.

ఈ అన్వేషణ కాలంలో గంటల తరబడి త్రాగేందుకు నీళ్ళు కూడా లేకుండా తిరగవలసి వచ్చిందని పోలీసులు చెప్పారు.

బుల్లెట్లు ఇతర వస్తువులు ఒక కుండలో వుంచి పాతిపెట్టారని, తుపాకులను మాత్రం ఒక చెట్టు బోదెలో పెట్టారని తెలుస్తున్నది

ఈ పట్టుకుండలోనే మావో అనుకూలినవాదాలు వున్న పోస్టర్లు కూడా వున్నాయి.

"క్రాపేడ్ మావో వర్ధిల్లాలి, సాయుధ పోరాటం జయిస్తుంది. భూస్వాములను, వారి అనుచరులను నాశనం చేస్తాము" అన్న నినాదాలు గల పోస్టర్లు వున్నాయి.

పూల్‌వల్లి సంఘటనల సందర్భంలో ఇద్దరిని, తెల్లచెరి సంఘటనలో మరి ఇద్దరిని పట్టుకొన్నారు.

విద్యార్థి అరెస్టు

ఉగ్రవాద విద్యార్థి నాయకుడుగా చెప్పబడుతున్న ఎ. పి. వర్స్ అనే ఎమ్. ఎ. విద్యార్థిని తిరువేంద్రంలోని ఒక లాడ్జిలో అరెస్టు చేశారు.

(మిగతా 7వ కాలంలో)

రాయచూరు వద్ద తుంగభద్రపై వంతెన

కేంద్ర రవాణా మంత్రి శంకుస్థాపన

రాయచూర్, డిసెంబర్ 10—ఇక్కడకు 18 మైళ్ళ దూరంలో తుంగభద్రనదిపై 45 లక్షల రూపాయలు వ్యయం కాగల అంతర్‌రాష్ట్ర వంతెనకు కేంద్ర రవాణా మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు మొన్న శంకుస్థాపన చేశారు.

ఈ వంతెన మైసూర్‌రాష్ట్రంలోని రాయచూర్ పట్టణాన్ని, ఆంధ్రప్రదేశ్‌లోని అనుసంధిస్తుంది.

ఈ నిర్మాణానికి అయ్యేఖర్చులో కొంత కేంద్రం కూడా భరిస్తుంది.

ఆంధ్ర, కర్నాటక, సంస్కృతులను భౌగోళికంగా తుంగభద్రానది వేరుపరచినా ఈ వంతెన రెండింటిని అనుసంధించగలదని డాక్టర్ రావ్ అన్నారు.

ఆదోని రాయచూర్‌లమధ్య వ్యాపార సంబంధాలను పెంపొందించడమే కాకుండా మంత్రాలయంలోని రాఘవేంద్రస్వామి ఆలయాన్ని కూడా దగ్గరచేయడంలో ఈ వంతెనకు ఆధ్యాత్మికమైన విలువ కూడా వుందని ఆయన అన్నారు.

నాగర్‌కోయిల్‌లో ముక్కోణపు పోటీ నివారణ ప్రయత్నాలు

విఫలమైనాయన్న వార్తలు నిరాధారమని శ్రీ అన్నాదురై ఖండన

మద్రాసు, డిసెంబరు 10— నాగర్‌కోయిల్ నియోజకవర్గం పార్లమెంటరీ సీటుకు జరుగబోయే ఉపఎన్నికలలో ముక్కోణపు పోటీ లేకుండా చేయడానికి ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి.

ఈ విషయంలో జరిగిన చర్చలు విఫలమైనాయంటూ వచ్చిన వార్తలనుఖండిస్తూ లేపు అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తి నుంచి సమాధానం వస్తుందని ఆశిస్తున్నట్టు శ్రీ అన్నాదురై నిన్న విలేకరులతో అన్నారు.

ఈ ముక్కోణపు పోటీ తమ అతివాద కమ్యూనిస్టు అభ్యర్థిని నిలబెట్టడం వలన ఏర్పడిందని, ఇందువలన ఓట్లు చీలగల పరిస్థితి లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నామని శ్రీ అన్నాదురై చెప్పారు.

దేశంలో సైనిక విప్లవయత్నం జరిగినదా?

న్యూఢిల్లీ, డిసెంబర్ 10— స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం సంవత్సరాలలో భారతదేశంలో సైనిక తిరుగుబాటుకు ఏమైనా ప్రయత్నం జరిగిందా?

మాజీ క్యాబినెట్ కార్యదర్శి, రక్షణ శాఖ ప్రధానకార్యదర్శి అయిన శ్రీ ఎస్. ఎస్. ఖేరా వ్రాసిన "భారతదేశపు రక్షణ సమస్యలు" అన్న గ్రంథంలో ఈ విషయంపై వ్రాసిన భాగం ఆసక్తిదాయకమైనది.

1961 జనవరిలో ఆ పుకార్లు ప్రచారంలోకి వచ్చాయి. తిమ్మయ్య సైనిక తిరుగుబాటుకు ప్రయత్నిస్తున్నాడని, జనవరి 30 వ తేదీన ఆ తిరుగుబాటుకు తేదీ నిర్ణయించినట్టు పుకార్లు వ్యాపించాయి. తిమ్మయ్య లేక థోరాట్ వంటి సైనిక ఉన్నతాధికారు లెవ్వరూ, సైనిక తిరుగుబాటు ప్రయత్నానికిగల అవకాశానికి వ్యతిరేకంగా మాట్లాడలేదు. కాని, సాంప్రదాయాలు, క్రమశిక్షణ కలిగిన భారతీయ సైన్యం వారి వెనుక కలిగిన సైనికాధికారులుగా కేవలం పుకార్లకు, ఆహారంలేని అనుమానాలకు వ్యతిరేకంగా ఏదైనా చేయడంగాని లేక చెప్పడంగాని చేయకుండా వుండడం సహజం.

తిమ్మయ్య క్షుద్ర స్వభావంకల వ్యక్తికాదు, ఒహుళా నజీబ్ పాత్ర వహించడానికి ప్రయత్నం చేసి వుంటాడా?

అలా ఊహించడం వ్యర్థం. కాని తిమ్మయ్యను తెలిసిన వారందరూ, ఒహుళా ఏ కొద్దిమందో మినహా, ఆయన సైనిక తిరుగుబాటువంటి ప్రక్కదారులు త్రొక్కుతాడని చెప్పరు.

నిజం ఎక్కడ వున్నదో తెలియనప్పటికి, ఇక్కడ కూడా అనేక ఊహాగానాలకు అవకాశం వుంది. 1961 జనవరిలో జవహర్‌లాల్ నెహ్రూకు, హోం మంత్రి గోవింద వల్లభ్‌పంత్‌కు ప్రమాదం జరగవచ్చుననే సూచనలు వున్నాయి.

అంబాలా నుంచి ఢిల్లీకి ఒక దివిజన్‌ను తరలిస్తూ తిమ్మయ్య ఉత్తరువు ఇవ్వడానికి ఈ సందర్భంలో ప్రాధాన్యత ఇవ్వబడింది. అదే సమయంలో ఒక సాయుధ బ్రిగేడ్, ఢిల్లీకి తొంభై మైళ్ళ దూరంలో ఆగ్రా రోడ్డుమీద మథుర్‌లో ఉంచబడింది. అది జనరల్ థోరట్ నాయకత్వాన ఉన్న సాయుధ దళంలోని ఒక భాగం.

అప్పుడు ఒక మండల సైనికాధికారిగా ఉన్న కౌల్, ఆ దళాన్ని కదలించడానికి గల అవసరమేమిటో తిమ్మయ్య నుంచి తెలుసుకొనడానికి ప్రయత్నించారు. సైనిక కేంద్ర కార్యాలయం నుంచి సరాసరి దివిజనల్ కమాండర్‌కు ఆ ఉత్తరువు వెళ్ళినట్టు కనిపిస్తోంది, దానిని గురించి ప్రధానాధికారుల కెవ్వరికీ తెలియదు, ఏమైనప్పటికీ, ఆ ఉత్తరువు రద్దుచేయబడింది.

ఒకటి లేక రెండు నెలల లోపల అల్మోరా కొండలలోని రాణికెట్ వద్ద కీమాన్ రెజిమెంట్ కలుసుకున్నప్పుడు, తిమ్మయ్య పదవీవిరమణ చేయడానికి ముందు జరిగిన అఖరి సమావేశం అదే. ఆ సందర్భంగా ప్రసంగాలు జరిగాయి. ఆ సందర్భంగా జనరల్ థోరట్ ఉద్యోగంలో ఉండి కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రసంగించినట్టు వార్తలందాయి సైనికాధికారి పట్ల విశ్వాసంతో ఉండమని ఆయన సైనికులకు విజ్ఞప్తి చేశారని, ఆ సందర్భంలో ప్రభుత్వానికిగాని లేక రాజ్యాంగానికి గాని విధేయులై ఉండాలని ఒక్క మాట కూడా చెప్పలేదని ఆ వార్తలు తెలియజేశాయి. "తిమ్మయ్యను వెళ్ళనివ్వకూడదు" అనేది థోరట్ ప్రసంగంలోని ప్రధాన విషయమని ఆ వార్తలనుబట్టి తెలిసింది. ఆ విషయంపై తీవ్రమైన విచారణ జరిగిందో లేదో ఎవరికీ తెలియదు కాని త్వరలోనే థోరట్ సైనిక పదవిని విడిచి వెళ్ళిపోయారు. తప్పుడు వార్తకు ఆయన బలిఅయిపోయి ఉండవచ్చు. ఎందుకనంటే అయన భక్తి విశ్వాసాలు ఏనాడు ప్రశ్నించబడలేదు.

చాదేవల్లి, డిసెంబరు 10—విజయవాడలో 12వ తేదీన జరపదలచిన మండల సహాయ జనసంబంధ శాఖాధికారుల సమావేశం అని వార్య కారణాలవల్ల ప్రస్తుతానికి వాయిదా వేసినట్టు రాష్ట్రసంఘం అధ్యక్షులు శ్రీ జి. రామకృష్ణయ్య చిత్తూరు జిల్లా చాదేవల్లి నుంచి తెలియచేశారు.

రాష్ట్రాలకు కేంద్రం ఆర్థిక సహాయం

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 10 — రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం అందజేసే సహాయం విషయంలో జాతీయాభివృద్ధి మండలి రూపొందించిన విధానం ప్రస్తుత పరిస్థితులలో అత్యుత్తమమైనదని విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న లోకసభలో సమర్థించారు.

రాష్ట్రాలకు కేంద్రం సహాయంపై పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ ద్వివేది లేవనెత్తిన సమస్యపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ, పెక్కు సంవత్సరాలుగా దాన్ని గురించి చర్చిస్తున్నప్పటికి, అందరికీ సంతృప్తికరమైన పరిష్కారం కనుగొనడం సాధ్యపడలేదన్న విషయాలలో ఏకీభవించారు.

అయితే ముఖ్యమంత్రులతో ఏర్పడిన కమిటీ రాష్ట్రాలకు కేంద్రం అందజేయవలసిన సహాయంపై ఏకగ్రీవంగా ఒక పథకాన్ని ఆమోదించడం ఇదే ప్రథమమని శ్రీ భగత్ అన్నారు.

అందరిని సంతృప్తిపరచగల పథకాన్ని పార్లమెంటు రూపొందించగలిగితే దాను హర్షించగలనని ఆయన అన్నారు.

లాటరీ టిక్కెట్ల అమ్మకం సమస్య

ఉప ప్రధాని శ్రీ మురార్జీ వివరణ

అహమ్మదాబాద్, డిసెంబర్ 10—అనుమతి లేకుండా ఒక రాష్ట్రంలోని లాటరీ టిక్కెట్లను మరి ఒక రాష్ట్రంలో అమ్మడాన్ని నిషేధించే విషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఉపప్రధాని శ్రీమురార్జీ దేశాయ్ మొన్నరాత్రి ఇక్కడ చెప్పారు.

ఆ విషయం గురించి కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ పరిశీలిస్తుందని, వీలైతే త్వరలోనే దిద్దుబాటుకొస్తామని కూడా ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

అదే సమయంలో అక్కడేవున్న గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్, ఇతర రాష్ట్రాలకు చెందిన లాటరీ టిక్కెట్లు గుజరాత్‌లో అమ్మడానికి కేంద్ర ప్రభుత్వానికి తమ అభ్యంతరాన్ని తెలియజేసినట్టు చెప్పారు.

విదేశ మారక ద్రవ్యం నిధులు పెరుగుదల

వాణిజ్యంలో వచ్చిన మార్పు ఫలితంగా 554 కోట్లు నిలవ

న్యూఢిల్లీ, డిసెంబర్ 10—

భారతదేశపు విదేశీ మారకద్రవ్యపు నిలవలు, బంగారంతో సహా 1968 సంవత్సరం నవంబరు 30 వ తేదీ నాటికి 554 కోట్ల రూపాయలకు పెరిగాయి.

ఋణాలు చెల్లింపు ఎక్కువైనప్పటికీ, గత పదునెనిమిది మాసాలలోను విదేశీ సహాయం తక్కువగా వున్నప్పటికీ కూడా ఈ పెరుగుదల జరిగింది.

ఎగుమతులు పెరగడం, దిగుమతులు తగ్గించుకోవడం ఇందుకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు, వాణిజ్యంలో లోటు 1966-67 సంవత్సరంలో 921 కోట్ల రూపాయలువుంటే, 1967-68 సంవత్సరంలో 774 కోట్ల రూపాయలకు తగ్గిపోయింది. అదే విధంగా 1968-69 మొదటి ఆరు నెలలలోను (ఏప్రిల్‌నుంచి సెప్టెంబర్ వరకు) 286 కోట్ల రూపాయలు లోటు మాత్రం ఉంది. గత సంవత్సరం యిదే కాలంలో 445 కోట్ల రూపాయలు లోటు వుంది.

1967 సంవత్సరం ఏప్రిల్ - నవంబరు నెలలలో విదేశీ మారకద్రవ్యం నిలవలు ఆరు కోట్ల డాలర్లు తగ్గిపోతే, ఈ సంవత్సరం అదే కాలంలో రెండు కోట్ల నలభై లక్షల డాలర్లు మాత్రం తగ్గిపోయినవి

1967 సంవత్సరం మార్చి 31 వ తేదీ నాటికి విదేశీ మారకద్రవ్యం నిధులు 478 కోట్ల రూపాయలు వుంటే, ఈ సంవత్సరం నవంబరు 30 వ తేదీ నాటికి 554 కోట్ల రూపాయలు వున్నాయి.

విదేశీమారక ద్రవ్యం పరిస్థితి కొంత మెరుగైనట్టు కనిపించినప్పటికీ, విదేశీ సహాయం ఆశాజనకంగా లేనందున, పరిస్థితిని జాగ్రత్తగా కనిపెట్టి వుంటున్నారు.

జోర్డాన్, ఇజ్రాయెల్ నాయకులతో నిక్సన్ ప్రత్యేకదూత చర్చలు

అమ్మాన్, డిసెంబర్ 10—

అమెరికా ప్రెసిడెంట్‌గా ఎన్నికైన రిచర్డ్‌నిక్సన్ ప్రత్యేకదూత శ్రీ విలియం స్క్రాంటన్ ఆదివారంనాడు ఇక్కడ జోర్డాన్ ప్రధాని బగత్‌తల్వానీ, ఉపప్రధాని అహ్మద్‌తుకన్, విదేశాంగ మంత్రి అబ్దుల్‌మోనిమ్ రిఫామ్‌లతో మూడు గంటలపాటు సమావేశం జరిపారు.

ఆయన తర్వాత పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అరబ్ నాయకులతో నిర్మొహమాటంగా చర్చలు జరిపే అవకాశం లభించడం సంతోషదాయకమన్నారు. వారి అభిప్రాయాలను, సూచనలను శ్రీ నిక్సన్‌కు వివేదించగలనని శ్రీ స్క్రాంటన్ చెప్పారు.

ఇంతకుముందు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ నాయకులతో తాను జరిపిన చర్చల గురించి ప్రస్తావిస్తూ, మధ్య ఆసియా సంక్షోభానికి న్యాయమైన, సక్రమమైన పరిష్కారకాంక్షను ప్రెసిడెంట్ నాసర్ విదేశాంగ మంత్రి మహమ్మద్ రియాద్‌లు వ్యక్తపరచినట్టు శ్రీ స్క్రాంటన్ చెప్పారు.

కొత్త అమెరికా ప్రభుత్వం మధ్య ఆసియాసమస్యను నూతన దృక్కోణంతో పరిశీలించగలదన్న ఆశాభావాన్ని పెక్కుమంది అరబ్ నాయకులు వెలిబుచ్చినట్టు ఆయన తెలిపారు.

ఇజ్రాయెల్ నాయకులతో స్క్రాంటన్ చర్చలు

జెరూసలెం, డిసెంబరు 10—

అమెరికా ప్రెసిడెంట్‌గా ఎన్నికైన రిచర్డు నిక్సన్ ప్రత్యేక దూతగా మధ్య ఆసియా పరిస్థితిని అవగాహన చేసుకొనడానికి ప్రయత్నిస్తున్న మాజీ పెనిక్సల్వేనియా గవర్నర్ శ్రీ స్క్రాంటన్ నిన్న ఇక్కడ ఇజ్రాయెల్ ప్రధాని లెవీ.ఇష్కల్ విదేశాంగ మంత్రి అబాఇబన్‌లతో చర్చలు జరిపారు.

ఈ రెండు సమావేశాలు రెండు గంటల పాటు జరిగాయి. వారు ఇజ్రాయెల్ భద్రత గురించి, శాంతి సంప్రతింపులకు విధించిన షరతుల గురించి, ఇజ్రాయెల్ శాంతి ప్రతిపాదనల గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

ఆక్రమిత ప్రాంతాల నుంచి పాలస్తీనా నాయకులతో శ్రీ స్క్రాంటన్ సమావేశం జరవనున్నదీ, లేనిదీ ఇంకా తెలియలేదు.

జెరూసలెం అరబ్ దినపత్రిక "ఎల్‌కుద్స్" నిన్న శ్రీ స్క్రాంటన్‌కు వ్రాసిన ఒక బహిరంగ లేఖను ప్రచురించింది. పాలస్తీనా కడగండ్లలో పెక్కింటికి అమెరికన్ దౌత్య నీతి కారణమని ఆ లేఖ విందించింది.

శ్రీ స్క్రాంటన్ రాయబారం అమెరికన్ మధ్య ఆసియా దౌత్య విధానంలో నూతన పుట్టాన్ని ప్రారంభించడానికి దోహదం కాగలదన్న ఆశాభావాన్ని ఆ లేఖ వ్యక్తం చేసింది.

జోర్డాన్ వైఖరి

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 10—ఐక్యరాజ్యసమితి. అమెరికాను దుయ్యబడుతూ, ఇజ్రాయెల్ ఆక్రమిత భూభాగంలో అరబ్‌లు గెరిల్లాయుద్ధాన్ని ప్రారంభించడం తప్ప మార్గాంతరం లేదని నిన్న జోర్డాన్ హెచ్చరించింది.

సమితి ప్రత్యేక రాజకీయసంఘ సమావేశంలో జోర్డాన్ రాయబారి మహమ్మద్ ఎల్ ఫారా ప్రసంగిస్తూ, సమితి నిష్క్రియత, ఇజ్రాయెల్‌కు అమెరికా అయుధ సహాయం అరబ్‌లను ప్రతిఘటనవినా గత్యంతరంలేని పరిస్థితిని సృష్టించాయని చెప్పారు.

టర్కీకి ఇజ్రాయెల్ విజ్ఞప్తి

అంకారా, డిసెంబర్ 10— కేవలం అరబ్‌లతో మాత్రమే సంబంధాలను దృఢతరం చేసికొనడానికి బదులు మధ్య ఆసియా రాష్ట్రాలపట్ల సమదృష్టితో వ్యవహరించాలని టర్కీని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి అబాఇబన్ కోరాడు.

మొన్న ఇక్కడ ప్రచురితమైన "అప్‌టుడేట్" వార్తాపత్రిక ప్రతినిధి కిచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఇజ్రాయెల్‌తో టర్కీ తన వాణిజ్య, దౌత్య సంబంధాలను పటిష్టం చేసికొనాలని శ్రీ ఇబన్ సూచించారు.

అప్పు పొందండి
500/- నుంచి 12000/-వరకు
వివాహ కార్యాలకు, వర్తకం, ఇల్లు, కారు, స్కూటర్ వగైరా కొనుగోలుకు వ్యక్తిగత హామీలపై అప్పు పొందవచ్చు. 60 నుంచి 36 నెలసరి వాయిదాలపై తిరిగిచెల్లించవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు హిందీలో లేదా ఇంగ్లీషులో వేడి వ్రాయండి.
KUBER FINANCE (P)Ltd.,
(K-18) Seetla, AMRITSAR.

రు. 10 నెలసరి వాయిదాలపై ట్రాన్సిస్టర్ పొందండి



ప్రపంచ ప్రఖ్యాత నూతన జపాన్ మోడల్, ఆకర్షణీయమైన, శక్తివంతమైన, గ్యారంటీగల "వరల్డ్ వాయిస్" 3 బ్యాండ్ల అల్ వరల్డ్ ట్రాన్సిస్టర్. ఆశ్చర్యకరమైన నైట్ ల్యాంప్ కూడా కలదు. ప్రతి నగరానికి, ప్రతి గ్రామానికి కూడా పంపబడును.
వివరాలకు: ALL WORLD AGENCY, KALYANPURA, DELHI-6.

కేంద్ర బొగ్గు గనుల రక్షణ స్టేషన్ల కమిటీ
ధన్‌బాద్

టెండరు నెం 8/68

ఈ క్రింద సుదహరించబడిన పనుల నిమిత్తం తేదీ 21-12-1968 మధ్యాహ్నం గం 12-30 ల వరకు అర్హతగల మరియు అప్రూవ్ అయిన ప్రభుత్వ కంట్రాక్టర్లనుండి సీలువేయబడిన టెండర్లు, పైకమిటీ ప్రెసిడెంటు, ధన్‌వార్ పి. ఓ ధన్‌బాద్ జిల్లావారి కార్యాలయములో తీసుకొనబడును

1 సింగరేణి (ఎ. పి.), గనుల రక్షణ స్టేషన్‌వద్ద నున్న రెసిడెన్షియల్ క్వార్టర్సులో నీటి సరఫరా మరియు శానిటరీ పరికరాలు నెలకొల్పుట ఎస్టిమేట్ ఖర్చు రు 35,000/- ఎర్నెస్టు మనీ- రు 875/-

2 గ

గవర్నర్ నివేదిక కోసం కేంద్ర నాయకుల నిరీక్షణ

అయితే తొందరపడి ఎట్టి చర్య గైకొనే అవకాశంలేదని అభిజ్ఞుల భావన

న్యూఢిల్లీ, డిసెంబర్ 9—

శ్రీ భగవత్ దయాళ్ శర్మ, ఆయన అనుచరులు కాంగ్రెసు పార్టీ నుంచి రాజీనామా చేసిన ఫలితంగా రాష్ట్రంలో ఉత్పన్నమైన రాజకీయ పరిస్థితిపై హరియానా గవర్నర్ నివేదిక కోసం కేంద్ర ప్రభుత్వం నిరీక్షిస్తున్నది.

హరియానా సంక్షోభం పట్ల కేంద్ర ప్రభుత్వం తొందరపాటుతో వ్యవహరించబోదని తెలుస్తున్నది.

హరియానాలోని తాజా పరిణామాలను గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్, కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్, ఇతర సీనియర్ మంత్రులు ఎప్పటికప్పుడు తెలుసుకొంటూనే వున్నారు. అయితే నేటి సాయంత్రం వరకు హరియానా వ్యవహారాలు చర్చించడానికి క్యాబినెట్ స్థాయిలో గాని, మంత్రివర్గం అంతరంగిక వ్యవహారాల కమిటీ స్థాయిలో గాని ఎటి సమావేశం జరగలేదు.

నేటిఉదయం జరిగిన కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశంలో హరియానా సంస్థల విషయమై సీనియర్ క్యాబినెట్ మంత్రులు తమ తమ అభిప్రాయాలను వివరించుకొనడం జరిగింది. శ్రీ శర్మ పార్టీనుంచి వైదొలగగలరని అందరూ ఆశించిన ప్రకారం, ఆయనతోటు మరి 15 మంది సభ్యులు కూడా వైదొలగగలరని ఎవరూ భావించలేదు. అందువల్ల కాంగ్రెసు సభ్యులు మూకుమ్మడి రాజీనామా వార్త న్యూఢిల్లీలో అందరిని ఆశ్చర్య చకితుల్ని గావించింది.

విశ్వసనీయవర్గాలనుంచి అందిన వార్తల ప్రకారం కేంద్ర ప్రభుత్వం స్థాయిగా మరి కొద్ది రోజులవరకు ఎట్టి చర్య గైకొనవలసిన అవశ్యకత లేనట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితి గురించి గవర్నర్ శ్రీ చక్రవర్తి పూర్తిగా పరిశీలిస్తున్నారు. ఒకటి లేదా రెండురోజులలో రాష్ట్ర గవర్నర్ ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్‌లోను, పార్టీ నాయకులలోను సంప్రతింపవచ్చు.

రాజస్థాన్‌లో మాదిరిగా, రాజకీయ పరిస్థితి స్థిరత్వం పొందేవరకు రాష్ట్ర శాసనసభను రద్దుచేయాలని సిఫారసు చేయడమే గవర్నర్‌కు మిగిలిన ప్రత్యామ్నాయ మార్గం. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం స్థాపనకు అనువైన మెజారిటీ సంయుక్త విధాయక్ దళానుగాని, కాంగ్రెసు పార్టీకిగాని లేదన్న అభిప్రాయానికి వచ్చినప్పుడు మాత్రమే గవర్నర్ అట్టి సిఫారసు చేయవచ్చు. అయితే అట్టి చర్యకు జనసంఘంతో సహా అన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి.

శ్రీ బన్సీలాల్ తనంతకాను రాజీనామా చేయని పక్షంలో, బన్సీలాల్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, సంయుక్త విధాయక్ దళపక్ష కొత్త ప్రభుత్వ ఏర్పాటు అవకాశాన్ని కల్పించాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి.

రాష్ట్ర భద్రత పరిపాలన. ఏవిధంగా ఉల్లంఘించాలన్న విషయమై ఒక నిర్ణయానికి వచ్చేముందు ఈ అంశాలన్నింటిని గవర్నర్ పరిశీలించగలరని భావిస్తున్నారు.

అయితే తమ రాష్ట్ర అసెంబ్లీ సంక్షోభం: తనకు మెజారిటీ వున్నదో లేదో నిర్ణయించుకొనడానికి ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్‌కు మరికొంత వ్యవధి నివ్వడం యుక్తమని సిఫారసు నిర్ణయం స్థాయిలో పలుకుబడి గలిగిన ఒక వర్గం అభిప్రాయపడుతున్నది.

రాష్ట్ర లెజిస్లేటర్‌ను రద్దుచేసి, కొత్తగా ఎన్నికలు జరిపాలని ముఖ్యమంత్రి గవర్నర్‌కు సలహా ఇవ్వవచ్చునని తొలత ఒక సూచన వినవచ్చింది. అయితే లాబీలలోని ప్రతిపక్షసభ్యులు ఇందులో గల బెడిదాన్ని ప్రశ్నించడం జరిగింది. గణనీయమైన మెజారిటీగల ముఖ్యమంత్రి మాత్రమే అట్టి సలహా ఇవ్వవచ్చునని ప్రతిపక్ష సభ్యులు వాదిస్తున్నారు.

"కాంగ్రెసు నుంచి వైదొలగలేదు" శ్రీ దయాకిషన్ ప్రకటన

హరియానా కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నుంచి రాజీనామా చేసి, యునైటెడ్ ఫ్రంట్‌లో తాను చేరినట్లు వచ్చిన వార్తలను ఢిల్లీనుంచి ఎన్నికైన కాంగ్రెసు ఎం.ఎల్.ఎ. శ్రీ దయాకిషన్ నేడు ఖండించారు.

"నేను కాంగ్రెసులోనే వున్నాను. దానిలోనే వుంటాను" అని ఆయన స్పష్టం చేశారు.

తాను రాష్ట్ర అసెంబ్లీనుంచి రాజీనామా చేయలేదని, అసలు అట్టి అభిమతమే తనకు లేదని శ్రీ దయాకిషన్ ప్రకటించారు.

శ్రీ భగత్‌దయాళ్ శర్మ నేటి ఉదయం పత్రికలకు విడుదల చేసిన 16 మంది కాంగ్రెసు తిరుగుబాటుదారుల పేర్లలో శ్రీ దయాకిషన్ పేరు కూడా వున్నది.

హరియానా విధానసభ సమావేశం

జనవరి మొదటివారంలో ఏర్పాటుచేసే సూచన

చండీఘర్, డిసెంబర్ 9— హరియానా విధాన సభను జనవరి మొదట వారంలో సమావేశ పరచవచ్చు.

రేపు గవర్నర్ శ్రీ బి. ఎన్. చక్రవర్తిని కలుసుకొన్నప్పుడు, విధానసభలో ఇరువర్గాల బలాబలాల పరీక్షకు విధానసభను సమావేశ పరచవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ గవర్నర్‌కు సలహా ఇవ్వవచ్చు.

"ప్రభుత్వం ఏర్పాటుకు యునైటెడ్ ఫ్రంట్‌కు అవకాశమివ్వాలి"

పార్లమెంటు ఉభయసభలలో ప్రతిపక్ష సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—హరియానాలో శ్రీ బన్సీలాల్ మంత్రివర్గం మైనారిటీలో పడిన దృష్ట్యా, శ్రీ భగత్‌దయాళ్ శర్మ నాయకత్వాన ఏర్పడిన యునైటెడ్ ఫ్రంట్‌కు కొత్తగా ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశమివ్వాలని నేడు పార్లమెంటు ఉభయ సభలలో ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరారు.

కేంద్రం "రాష్ట్రపతి పాలన" విధిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని వారు గట్టిగా హెచ్చరించారు.

లంచ్ విరామ సమయం తరువాత లోక సభ తిరిగి సమావేశమైనప్పుడు శ్రీ ఎ. బి. బాజ్‌పాయి (జనసంఘం) మాట్లాడుతూ, హరియానాలో తీవ్రమైన పరిణామం ఏర్పడినట్లు వివరించారు. మైనారిటీలో చేరిన బన్సీలాల్ మంత్రివర్గాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు.

ప్రెసిడెంట్ పాలన విధింపబడగలదని పదంతులుకూడా వినవస్తున్నవని ఈ విషయమై నేడు కాని లేదా రేపుకాని హోం మంత్రి ఒక ప్రకటన చేయాలని శ్రీ బాజ్‌పాయ్ కోరారు.

శ్రీ ఎస్. ఎం. జోషి (ఎస్. ఎస్. పి.) కూడా శ్రీ బాజ్‌పాయ్ వాదనను సమర్థించారు. హరియానాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతిపక్షానికి అవకాశమివ్వాలని ఆయన కోరారు.

గవర్నర్ నివేదికను వెంటనే రప్పించాలని, గవర్నర్ తమ నివేదికలో ప్రెసిడెంట్ పాలనను సిఫారసుచేస్తే ఆ నివేదికను త్రిప్పిపంపాలని శ్రీ బాజ్‌పాయ్ కోరారు.

తరువాత నేటి సాయంత్రం లోక సభలో హరియానా సంక్షోభంపై చర్చను లేవనెత్తడానికి సమర్థమయే(ఎస్.ఎస్.పి.) విఫలయత్నం చేశారు.

కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతిపక్షాల నాయకులను ఆహ్వానించనియకుండా గవర్నర్‌పై పతిడి తేవడం జరుగుతున్నదని శ్రీ బాజ్‌పాయ్ ఆరోపించారు.

హరియానా పరిస్థితి విషయమై కొన్ని వార్తా పత్రికలలో కొన్ని వార్తలను తాను చూపినట్టు స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

"హరియానాలో ఏదో జరిగింది. ఏదో గోల్‌మాల్ జరుగుతున్నది. వేచి చూద్దాం" అని స్పీకర్ సంజీవరెడ్డి చెప్పారు.

హరియానాలో ప్రెసిడెంట్ పాలనకు తిరిగి విధించిన పక్షంలో దాని ప్రభావం దేశంపై ఘోరంగా పుండగిలదని ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్ నేడు రాజ్యసభలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన పిదప హరియానా సంక్షోభం గురించి శ్రీ జగత్ నారాయణ్ (సి. కె. డి.) తిరిగి ప్రస్తావించారు. హరియానాలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశమీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హరియానాలో రాష్ట్రపతి పాలన విధించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నట్టు కాంగ్రెసు అధిష్ఠానవర్గం, హరియానా తిరుగుబాటుదారుల నాయకుడు శ్రీ భగత్‌దయాళ్ శర్మకు తెలియజేసినట్టు శ్రీ రాజ్‌నారాయణ్ ఆరోపించారు.

కాంగ్రెసు అధిష్ఠానవరం చర్య : శ్రీ శర్మ వ్యాఖ్య

చండీఘర్, డిసెంబర్ 9— తనను కాంగ్రెసు నుంచి సస్పెండుచేస్తు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప గైకొన్న చర్యపట శ్రీ భగత్‌దయాళ్ శర్మ న్యాయ్యమిస్తూ "అట్టి చర్య గైకొనడం అర్థరహితం. ఎందుకంటే వకీలు ఎప్పుడో గూటి నుంచి ఎగిరిపోయాయి" అని అన్నారు.

మంత్రివర్గం విస్తరణావకాశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9— తన మంత్రి వర్గం మనుగడకు ఏర్పడిన ప్రమాదాన్ని తొలగించుకొనే నిమిత్తం, హరియానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ తన మంత్రి వర్గాన్ని ఒకటి లేదా రెండు రోజులలో విస్తరించవచ్చు.

శ్రీ భగత్‌దయాళ్ శర్మను బలపరచిన తిరుగుబాటు దారులకు శ్రీ బన్సీలాల్ తన మంత్రివర్గంలో తగిన ప్రాధాన్యం కల్పించవచ్చునని ప్రస్తుత సూచనలు తెలుపుతున్నవి.

టానిక్ పేరుతో ఆల్కహాల్ అమ్మకం

హైదరాబాద్, డిసెంబర్ 9 — ఆయుర్వేదిక్ టానిక్ పేరుతో ఆల్కహాల్‌తో నింపబడిన సీసాలు రాష్ట్రంలో విరివిగా అమ్మబడుతున్నవని తెలియజేస్తూ, చక్కగా ప్యాకింగ్ చేసిన సీసాలను ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న సభకో చూపడంతో నేడు అసెంబ్లీలో తీవ్ర సంచలనం ఏర్పడింది.

మద్యనిషేధం అమలులో వున్న గుంటూరులో ఆ సారాయి తయారు చేయబడుతున్నట్టు శ్రీ లచ్చన్న వెల్లడించారు.

ఆ సీసాలను శ్రీ లచ్చన్న స్పీకర్‌కు సంపగా, స్పీకర్ వాటిని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అందజేశారు.

ఈ విషయమై దర్యాప్తు చేయించగలనని ముఖ్యమంత్రి హామీనిచ్చారు.

ఫరక్కా బరాజ్ సమస్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 9— ఫరక్కా బరాజ్ సమస్యపై ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కార్యదర్శులపై చర్చలు నేడు దిక్కడ ప్రారంభమైనవి.

పాక్ పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ సయ్యద్ సయీద్ జాఫ్రి నాయకత్వాన ప్రతినిధివర్గం ఇక్కడకు వచ్చిన వెంటనే ఈ చర్చలు ప్రారంభమైనవి.

భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ కె. పి. మథాని పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పారు. ఈ రోజు సమావేశంలో రేపటినుంచి ప్రారంభంకాగల సభలలో అనుసరించవలసిన విధానాలను గురించి చర్చించారు.

పంచాయతీ సంస్థలకు న్యాయంగా ఎన్నికలు

శాసనమండలిలో మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 10—

పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలు "చాలా న్యాయంగా" జరపబడతాయని, ఏ దశలోను ప్రభుత్వం జోక్యం ఉండదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి నేడు రాష్ట్ర శాసనమండలిలో హామీ యిచ్చారు.

ఎన్నికలు జరిపే అధికారి కలెక్టరని, అప్పీలు ఏదైనా ఉంటే, పంచాయతీరాజ్ కమిషనర్ పరిశీస్తారని, అందువలన ప్రభుత్వం రంగంలోకి రాదనికూడా మంత్రి చెప్పారు.

అఫ్రోప్రియేషన్ బిల్లుపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి తరఫున శ్రీ రామస్వామి సమాధానం చెబుతూ ఈ విషయం చెప్పారు.

ప్రభుత్వం ప్రకటించిన విధానానికి అనుగుణంగా బంజరు భూములను హరిజనులకు, పేద వారికి పంచిపెడతామని, పక్షపాతం చూపించడం జరగదని కూడా మంత్రి చెప్పారు.

తరువాత సభవారు బిల్లును ఆమోదించారు.

అకాడమీల బడ్జెట్టులో పది శాతం కోత పెట్టడాన్ని మంత్రి సమర్థించి, ఆర్థిక పరిస్థితి మెరుగైన వెంటనే పునరుద్ధరించబడుతుందని చెప్పారు.

అంతకుముందు దర్శ సందర్భంలో శ్రీ ఎస్.టి. పి. వి. కూర్మాచార్యులు ప్రసంగిస్తూ, రవీంద్ర భారతిని జనసంబంధ శాఖ మంత్రికి అప్పగించినందుకు అభ్యంతరం తెలియజేశారు. లలిత కళా అకాడమి, సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీలను కలిపి ఒక మంత్రికి అప్పగించాలని చెప్పారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఏ. జోసెఫ్ మాట్లాడుతూ, విజయవాడలోని పేద హరిజనులకు ఇళ్ళస్థలాలు యివ్వాలని కోరారు. ఆ విధంగా చేస్తే అగ్ని ప్రమాదాలలో ఎక్కువ భాగం తప్పించవచ్చు నన్నారు.

మార్క్సిస్టు పక్ష సభ్యుడు శ్రీ నంబూరి ప్రసాదరావు మాట్లాడుతూ, బీడీ కార్మికులకు కనీస వేతనం నిర్ణయించాలని కోరారు.

శ్రీజి, బావనయ్య, శ్రీ దివి కొండయ్య, శ్రీ వై. సి. రంగారెడ్డి, శ్రీ పి. వెంకట నారాయణ కూడా ప్రసంగించారు.

రైల్వేల సవరణ బిల్లుపై రాజ్యసభ చర్చ

డి. ఎం. కె. మినహా తక్కిన ప్రతిపక్ష సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 10— ఇండియన్ రైల్వేస్ సవరణ బిల్లును నిన్న రాజ్యసభలో డి. ఎం. కె. మినహా మిగిలిన ప్రతిపక్ష సభ్యులందరూ విమర్శించారు.

రైల్వే ఉద్యోగులను భయపెట్టడానికి సమ్మె విషయంలో శిక్షార్హత్వా వారికిగల హక్కును హరించడానికి ఈ బిల్లును రూపొందించినట్టు ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

తప్పుచేసిన ఉద్యోగులను శిక్షించడానికి అవకాశం కల్పించే ఈ బిల్లును కాంగ్రెసు సభ్యులు సమర్థించారు.

రైళ్ళ రాకపోకలను నిరోధించే ఉద్యోగులకు రెండేళ్ళపాటు జైలుశిక్ష విధించడానికి ఈ బిల్లులో అవకాశం కల్పించబడింది.

ఢిల్లీ వారపత్రిక సంపాదకునిపై హక్కుల తీర్మానం

శాసనమండలిచే సభాహక్కుల సంఘానికి నివేదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 10—న్యూఢిల్లీ ఆంగ్ల వారపత్రిక "ఆర్గనైజరు" సంపాదకునిపై హక్కుల తీర్మానాన్ని రాష్ట్ర శాసన మండలి నేడు మూజువాణి ఓటులో సభా హక్కుల సంఘం పరిశీలనకు పంపింది.

అంతకుముందు కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి మాట్లాడుతూ ఆ పత్రికలో వ్రాతను, దానిపై ముఖ్యమంత్రితో సహా కొంతమంది సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత దానిలో "ప్రైమాఫేసీ కేసు" కలదని అభిప్రాయపడినట్టు చెప్పారు.

ముందుగా ఈ సమస్యను లేవనెత్తడానికి ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కె. కోటేశ్వరరావుకు సభాధ్యక్షుడు డిసెంబర్ ఆరవ తేదీన అనుమతి యిచ్చారు, ఆ తరువాత ఆయన ముఖ్యమంత్రితోసహా కొంత మంది అభిప్రాయాలను విన్నారు.

ఆంధ్రలో స్పానిష్ క్రైస్తవ మతాధిపతి పాదర్ ఫ్రెరర్ స్థిరనివాసమేర్పరచుకొనడాని కిప్రభుత్వం అనుమతించడంపై ఆ వ్యక్తి ప్రచురించిన వ్యాసానికి సభ్యులు అభ్యంతరం చెప్పారు.

సభా హక్కుల తీర్మానం అనుమతించే విషయమై చర్చ సందర్భంలో జనసంఘం సభ్యుడు శ్రీ యజ్ఞ నారాయణ మాట్లాడుతూ ఇది సభా హక్కుల తీర్మానానికి పంపించ తగినట్టిది కాదని అన్నారు.

అయితే, ఈవ్యాసం అభ్యంతరకరమైనదని ముఖ్యమంత్రి. మరి కొంత మంది సభ్యులు వాదించారు.

ఆ తర్వాత ఈ విషయమై చర్చను నేటికి వాయిదా వేశారు.

ఈ తీర్మానాన్ని మూజువాణి ఓటులో సభా హక్కుల సంఘానికి సమర్పించారు.

తెలంగాణా అదనపు నిధుల పరిశీలన

డిసెంబర్ 23, 24 తేదీలలో సమావేశం ఏర్పాటుచేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 10— తెలంగాణా అదనపు నిధుల వాస్తవ పరిస్థితి గురించి చర్చించే నిమిత్తం ముఖ్యమంత్రి శాసనసభ్యులతో, అధికారులతో, తెలంగాణా మంత్రులతో ఈ నెల 23, 24 తేదీలలో ఒక సమావేశం ఏర్పాటుచేస్తున్నారు.

తెలంగాణా సమస్యల గురించి చర్చించడానికి శాసనసభ్యులు చేసిన పెక్కు సూచనలను అధికారులు పరిశీలిస్తున్నట్టు ఆయన చెప్పారు.

శ్రీ టి. పురుషోత్తమరావు అసెంబ్లీలో ఈ విషయం ప్రస్తావించినపుడు ముఖ్యమంత్రిపై ప్రకటన చేశారు.

దేశంలో చెరకు క్వింటాల్ ధర రు. 10 లు

అంతకంటే తగ్గబోదని లోకసభలో ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 9—

దేశంలో ఏ ప్రాంతంలోనైనా సరే చెరకు ధర క్వింటాల్ పది రూపాయలకు తక్కువగా వుండబోదని ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు లోకసభలో ప్రకటించారు.

ప్రభుత్వ చక్కెర విధానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ఏమైనప్పటికి ఈ ధర కట్టుబడ్డమైన కనీసధర కాదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ స్పష్టంచేశారు.

చక్కెర ఫ్యాక్టరీలపై 70 శాతం లెవీ, 30 శాతం స్వేచ్ఛా వాణిజ్యం వుండే ప్రస్తుత విధానంలోని అన్ని అంశాలను కూలంకషంగా పరిశీలించిన పిదప ఈ ధరను ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన చెప్పారు.

చక్కెర పరిశ్రమను నాశనంచేయాలన్న అభిమతం ప్రభుత్వానికి లేదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ స్పష్టం చేశారు.

ధరల విధానం చక్కెర పరిశ్రమకు నష్టం కలిగించే విధంగా వుండేవక్కంలో, పరిశ్రమకు తోడ్పడడానికి ప్రభుత్వం ఏదో ఒక పద్ధతిని అనుసరించగలదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ హామీ విచ్చారు.

వచ్చే సంవత్సరంనుంచి రైతులు చెరకు సాగుబడిని మానకుండా చేయడానికి ఈ విషయాన్ని చక్కెర పరిశ్రమతో సంప్రతించి, అట్టి ధరను రైతులకు చెల్లించడానికి సంసిద్ధం కావలసిందిగా పట్టిడి చేయడం జరగగలదని మంత్రి చెప్పారు.

ఇటి దర్శ చక్కెరపరిశ్రమకు మాత్రమే కాకుండా, చెరకు ఉత్పత్తిదారులకు కూడా ప్రయోజనకారి కాగలదని ఆయన వివరించారు.

చెరకుకు ఫ్యాక్టరీ ధరను ప్రస్తుత చట్టబద్ధమైన రు. 9-50 ల నుంచి హెచ్చించవలసిందిగా నేడు చర్చ జరిగిన సమయంలో దాదాపు సభ్యులందరు విజ్ఞప్తి చేశారు.

చక్కెర పరిశ్రమ మనుగడకు ప్రమాదం కలుగకుండావుండాలంటే అట్టిధరను సందేహించకుండా పరిశ్రమ చెల్లించాలని ఆయన హెచ్చరించారు.

పాక్షికంగా కంట్రోలు రద్దు పథకం సవరణవల్ల స్వేచ్ఛా మార్కెట్టులో చక్కెర అమ్మకం తగ్గగలదన్న మిల్లు యజమానుల అభిప్రాయంతో తాను ఏకీభవించ జాలమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ స్పష్టం చేశారు.

పాక్షికంగా కంట్రోలు రద్దు పథకాన్ని మంత్రి చాలా గట్టిగా సమర్థించారు. ఆ విధానం రైతులకు, మిల్లు యజమానులకుకూడా అధిక లాభాలను చేకూర్చిపెట్టినదని ఆయన చెప్పారు.

మిల్లు యజమానుల అవసరాలను తీర్చడానికే చక్కెర విధానం పెద్దగా మార్పులు చేయబడినవన్న అభిప్రాయాన్ని శ్రీ ఎస్. ఎం. కృష్ణ (పి. ఎస్. పి.) వ్యక్తం చేశారు.

మొత్తం దేశంలో చెరకుకు ఒక విధమైన కనీస ధరను నిర్ణయించాలని ఆయన సూచించారు.

మణుగుకు కనీసం రు. 4 ల ధర లభ్యం కాగలదని చెరకు ఉత్పత్తిదారులకు హామీ విచ్చాలని శ్రీ కె. ఎస్. తివారి (కాంగ్రెసు) కోరారు.

శ్రీమతి సుచేతా కృపలానీ (కాంగ్రెసు) మాట్లాడుతూ ఫ్యాక్టరీ యజమానుల ధోరణిని విస్తృతంగా విమర్శించారు.

ఒంగోలు-హైద్రాబాద్ రైలుమార్గం నిర్మించే ప్రతిపాదన లేదు

రాజ్యసభలో మంత్రి పూనచా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 9— ఒంగోలును హైదరాబాద్‌లో కలుపుతూ రైలుమార్గం నిర్మించే ప్రతిపాదన లేదని రైల్వేల మంత్రి శ్రీ సి. ఎమ్. పూనచా నేడు రాజ్యసభలో శ్రీ ఎమ్. వి. భద్రంకు తెలియజేశారు.

అయితే సికిందరాబాద్ నుంచి నడికుడ్‌కు కొత్త రైలుమార్గం ఏర్పాటుకు మాచెర్ల నడికూడు-గుంటూరు మీటర్‌గేజ్ సెక్షన్‌ను బ్రాడ్‌గేజ్‌గాచేసే ప్రత్యామ్నాయ ప్రతిపాదన సర్వే పురోగతిలో వున్నట్టు శ్రీ పూనచా తెలియజేశారు, భద్రాదలం—కొవ్వూరు రైలు మార్గం ప్రతిపాదన కూడా పరిశీలనలో వున్నదని ఆయన చెప్పారు.

ఈప్రాజెక్టుల నిర్మాణాన్ని ఎప్పుడు చేపట్టడం జరగగలదని ప్రశ్నించగా, సర్వేలు పూర్తి కావాలని, నివేదికలను రైల్వే బోర్డు క్షుణ్ణంగా పరిశీలించవలసి వున్నదని, అందువల్ల ఈ విషయమై నిర్ణయం ఎప్పుడు గైకొనేది చెప్పడం సాధ్యం కాదని మంత్రి వివరించారు.

బెనారస్ హిందూ యూనివర్శిటీలో ప్రశాంతి

వారణాసి, డిసెంబర్ 10— మూడు రోజుల దౌర్జన్య చర్యల తర్వాత బెనారస్ హిందూ యూనివర్శిటీ ఆవరణలో నిన్న ప్రశాంత పరిస్థితి నెలకొన్నది.

మొన్న సాయంత్రం నుంచి ఎట్టి సంఘటన జరిగినట్టు వార్తలు లేవు.

యూనివర్శిటీ ఆవరణ నుంచి సంచార పోలీసు గస్తీ బృందాన్ని ఉపసంహరించుకున్నట్టు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ రామబహదూర్ సక్సేనా చెప్పారు.

కౌన్సిల్‌లో ఛలోక్తులు

హైదరాబాద్, డిసెంబర్ 9—శ్రీ కూర్మాచారి: ఆలోచన ఏ ఆకారంలో వుందోనే ఆలోచిస్తున్నారు.

శ్రీ పి. రంగారెడ్డి : ఆలోచన ఏ ఆకారంలో వుండాలనే ఆలోచిస్తున్నారు.

హుబ్లీ, డిసెంబర్ 9—మైసూర్ అసెంబ్లీలో జనసంఘం గ్రూపు నాయకుడు శ్రీ ఎస్. ఎస్. పెట్టిగ్ నేటి సాయంత్రం గుండెఆగి మరణించాడు.

విద్యార్థి ప్రదర్శనల వార్తలపై నిషేధం

ఈజిప్టు ప్రభుత్వ చర్య

కయిరో, డిసెంబర్ 10— ప్రపంచంలో ఏ మూలనైనా జరిగే విద్యార్థి ప్రదర్శనల వార్తలను ప్రచురించడాన్ని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధికారులు పూర్తిగా నిషేధించారు.

ప్రెసిడెంట్ నాసర్ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఈ మేరకు నిర్ణయాన్ని తీసికొన్నది.

ఇటీవల మన్సూరా, అలెగ్జాండ్రియాలలో విద్యార్థుల అల్లరులు జరిగాయి. ఇరవై మంది ప్రాణాలు కోల్పోయారు. విశేషమైన ఆస్తినష్టం కల్గింది.

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం స్పెయిన్, పాకిస్తాన్, ఇటలీలలో జరుగుతున్న విద్యార్థి ఆందోళనల వార్తలు స్థానిక పత్రికల నుంచి పూర్తిగా అదృశ్యమైనాయి.

కలకత్తాలో ట్రాములను దగ్ధం చేసిన సంఘటనను తెలియజేసే ఒక ఇండియన్ ఫిల్మును ప్రదర్శించిన తర్వాత రెండు రోజులకే అలెగ్జాండ్రియాలో విద్యార్థుల అల్లరులు చెలరేగడానికి కారణం ఆ ఫిలిం ప్రభావమేనన్న అభిప్రాయంతో విద్యార్థుల ప్రదర్శనలపై తీసిన ఫిల్ములన్నిటిని టెలివిజన్‌సంస్థ బహిష్కరించాలని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధికారులు నిర్ణయించారు.

ఉన్నతాధికారి బంధువుకు బంజరు భూమి మంజూరు

ఆరోపణపై అసెంబ్లీలో అర్ధగంటసేపు గందరగోళం

హైదరాబాద్, డిసెంబర్ 10— రాష్ట్ర ప్రభుత్వంలోని ఒక ఉన్నతాధికారి బంధువులైన ఒక స్త్రీకి 74 ఎకరాల బంజరు భూమి మంజూరుచేయబడినట్టు వచ్చిన ఆరోపణపై అసెంబ్లీలో ఒక అరగంట తీవ్ర గందరగోళం చెలరేగింది.

స్పీకరు మాటలు వినకుండా కొందరు సభ్యులు తీవ్రస్థాయిలో కేకలు పెట్టారు. సంబంధించిన అధికారి తనను తాను సమర్థించుకొనడానికి సభలో లేకపోయినప్పటికి, ప్రతిపక్షంవారు ఈఅంశం చర్చించాలని పట్టుబట్టారు.

ఈ విషయంపై జవాబిస్తానని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి కూడాసభలో లేరు.

తరువాత వచ్చిన ముఖ్యమంత్రి ఈ విషయమై ఒక ప్రకటనచేస్తూ, పట్టాలను మంజూరు చేయడంలో అనౌచిత్యం ఏమీ లేదనితెలిపారు. కేవలం కొన్ని వదంతుల ఆధారంగా "ఉన్నత అధికారుల"పై అవాంఛనీయమైన వ్యాఖ్యలు చేయవలదని సభ్యులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నంజిల్లా సుత్రిపాలెంగ్రామంలో 74-15 ఎకరాల భూమిని, ఆ భూమిని శ్రీ ఎమ్. మధురామృతరావు వారసుల నుంచి శ్రీమతి మంతెన రామాయమ్మ కొనుగోలు చేసినదని ముఖ్యమంత్రి తెలిపారు.

ఆ ప్రాంతం జమీందారు నుంచి ఆ భూమిని అవసరమైన ధరను చెల్లించి 1950 లో ఆ భూమిని శ్రీ మధురామృతరావు కొనుగోలు చేశారని ఆయన వివరించారు. తరువాత ఆ భూమిని శ్రీ మధురామృతరావు వారసుల నుంచి శ్రీమతి రామాయమ్మ 1961 లో కొనుగోలుచేసి, పట్టాకోసం దరఖాస్తుచేయగా, అనకాపల్లి అసిస్టెంట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌కు వారబదు చేసి, పట్టాను మంజూరుచేసినట్టు ముఖ్యమంత్రి తెలియచేశారు.

ఈ తీర్మానాన్ని మూజువాణి ఓటులో సభా హక్కుల సంఘానికి సమర్పించారు.

ఐ. ఎ. ఎస్; ఐ. పి. ఎస్ స్థాయి ఉద్యోగాల తగ్గింపు

తాను సుముఖంగా వున్నట్టు శాసనమండలిలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 10— ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్, పోలీసుస్థాయి ఉద్యోగాలలో తగ్గింపుకు తాను సుముఖంగా వున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనమండలిలో వెల్లడించారు.

ఆ స్థాయి ఉద్యోగాలు అన్ని అక్కర లేదని తాను భావిస్తున్నట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రశ్నోత్తరాలకాలంలో వెల్లడించారు.

ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానంచెబుతూరాష్ట్రంలో ఐ. ఎ. ఎస్. ఉద్యోగులు 220 మంది, ఐ. పి. ఎస్. ఉద్యోగులు 91 మంది అవసరమని చెప్పారు. ఐ.ఎ.ఎస్. ఉద్యోగులు 148, ఐ.పి.ఎస్.ఉద్యోగులు 83 మందిపని చేస్తున్నారని, వీరిలో 100 మందిఐ.ఎ.ఎస్. ఉద్యోగులు. 45 మంది ఐ.పి.ఎస్. ఉద్యోగులు ఈ రాష

కర్నూలు ఉస్మానియా కాలేజి సిబ్బంది జీతాలు

చెల్లింపులో జాప్యం జరిగినమాట వాస్తవమని శాసనమండలిలో విద్యా మంత్రి అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 10 —

కర్నూలులోని ఉస్మానియా కాలేజి సిబ్బంది జీతాలు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నమాట నిజమేనని రాష్ట్ర శాసనమండలిలో విద్యా శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అంగీకరించారు.

ఉపాధ్యాయ సిబ్బంది జీతాలు గత అగస్టు వరకు, ఉపాధ్యాయేతర సిబ్బంది జీతాలు అక్టోబరు వరకు చెల్లింపబడినట్టు ఆయన చెప్పారు.

కాలేజి సిబ్బంది జీతాలు ఇకముందు ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని ఎందుకు ఉత్తరువు చేయరాదో సంజాయిషీ ఇవ్వాలని కాలేజి పాలకవర్గాన్ని విద్యా శాఖ డైరెక్టర్ కోరినట్టు ఆయన చెప్పారు. సంతృప్తికరమైన సమాధానం రానిపక్షంలో ప్రభుత్వం తన ఉత్తరువు ప్రకారం చేస్తుందని ఆయన వెల్లడించారు.

కర్నూలు ఉస్మానియా కాలేజి వ్యవహారాలపై శ్రీ వి. వి. రాఘవాచారి ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానంగా మంత్రి సుదీర్ఘ ప్రకటన చేశారు.

మొదటి రెండు చెరమ్‌లకు ప్రభుత్వం బోధన గ్రాంటు 2-01 లక్షలు మంజూరు చేసినప్పటికి, జీతాల చెల్లింపులో ఎందుకు ఆలస్యం జరుగుతున్నదో తనకు అర్థం కావడంలేదని మంత్రి అన్నారు.

యు. జి. సి. గ్రాంట్లకు సంబంధించి తాము వ్యయపరచిన దానికంటె ఎక్కువ మొత్తానికి వినియోగ సర్టిఫికెట్ పాలకవర్గం చూపిందని, ఈ విషయంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ జరిగిన అవకతవకలను పట్టుకొని పరిశీలిస్తున్నదని, అవసరమైన చర్య తప్పక గైకొనగలదని ఆయన చెప్పారు.

కాలేజి పాలకవర్గం ఏర్పాటుచేసిన పోటీ ఉపాధ్యాయ సంఘం సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షత వహించి అభ్యంతరకరమైన విమర్శలను చేసినట్టు శ్రీ వి. వి. రాఘవాచారి చేసిన ఫిర్యాదును ప్రస్తావించి, మంత్రి సభ్యులవద్ద సమాధానం కోరించి అవసరమైన చర్య గైకొనగలమని వివరించారు.

మొదట తన తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ వి. వి. రాఘవాచారి, కర్నూలు ఉస్మానియా కాలేజి పాలకవర్గం జీతాల చెల్లింపులో జాప్యంతోపాటు పెక్కు అవకతవకలు చేసినట్టు ఆరోపించారు.

పాలకవర్గంపై ఒకవైపు దర్యాప్తు జరుగుతూవుండగా జిల్లా విద్యాశాఖాధికారి పాలకవర్గానికి బహిరంగంగానే "సర్టిఫికెట్" ఇచ్చారని ఆయన చెప్పారు.

విద్యాశాఖ డైరెక్టరు నివేదిక అందగానే ప్రభుత్వం అవసరమైన చర్యలు గైకొనగలదని శ్రీ నరసింహారావు సభ్యులకి హామీ నిచ్చారు.

ముక్కామల పంచాయతీ ఎన్నికలు

సర్పంచ్‌గా శ్రీ చిన్ననాని ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, డిసెంబరు 10 — ఈ పంచాయతీ సమితికి చెందిన ముక్కామల పంచాయతీ ఎన్నికలు ఇటీవల జరిగాయి. మొత్తం తొమ్మిది వార్డులకు తీవ్రమైన పోటీ జరిగినది.

ఒకటవ, నాలుగవ వార్డులలో పోటీ చేసి రెండు వార్డులలోను గెలుపొందిన శ్రీ ఆకెళ్ళ సత్యనారాయణమూర్తి (చిన్ననాని) పంచాయతీ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ చిన్ననాని మాజీ మంత్రి కీర్తిశేషులు శ్రీ కళా వెంకట్రావు మేనల్లుడు.

ఎన్నికలను శ్రీ యు. సీతారాం నిర్వహించారు.

ఎన్నికయిన అభ్యర్థులు : సర్వశ్రీ ఆకెళ్ళ సత్యనారాయణమూర్తి, శ్రీమతి యడ్ల వరసమ్మ, శ్రీమతి ఆకెళ్ళ సుగుణ, శ్రీయుతులు ఆకెళ్ళ సత్యనారాయణమూర్తి, కొప్పిశెట్టి స్వామి, ఖండవల్లి సుబ్బారావు, రావి సూర్యనారాయణమూర్తి.

శ్రీ ఎలిపే వెంకన్న, శ్రీ దేవరపల్లి అప్పన్న పోటీ లేకుండా ఎన్నికయారు.

శ్రీ ఎలిపే వెంకన్న ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయారు.

ఎన్నికలను అమలాపురం బి. డి. ఒ. శ్రీ పి. ఎస్. వరప్రసాదరావు పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిపారు.

కోవూరు సమితిలో ఫైలేరియా వ్యాధి

నివారణకై అభ్యర్థన

కోవూరు, డిసెంబరు 10—శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన నాలుగవతేదీన జరిగిన నెల్లూరు జిల్లా కోవూరు పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంలో 1969-70 బడ్జెట్టును చర్చించి ఆమోదించారు.

1969-70 సంవత్సరం అంచనా జమలు రు 14,43,300 లు, ఖర్చు రు 14,30,900 అంచనా ఖర్చును ఈకింది విధంగా విభజించి తీర్మానించారు:

విద్యకు రు 6,53,900, సాంఘిక సంక్షేమానికి 1,38,100, ఆరోగ్యం, వైద్యానికి 97,500, మంచినీటి సరఫరాకు 60 వేలు, రహదారులకు 34,000, వ్యవసాయానికి 29,500 పశుపోషణకు 27,400, సి. డి. పద్దులకింద 25 వేలు.

కోవూరు పంచాయతీ సమితి గ్రామాలలో బోదకాలు (ఫైలేరియా) వ్యాధి చాలా ఎక్కువగా వున్నందున. దాని నివారణ పద్ధతులను వెంటనే నిర్వహించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టరును కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు

అమలాపురంలో ప్రెస్సు యజమాని మృతి

అమలాపురం, డిసెంబరు 10—మాస్టర్ ప్రింటర్స్ యూనియన్ అధ్యక్షులు, రత్నా ప్రెస్ ప్రొప్రయిటరు శ్రీ ఎస్. వి. రత్నం గత గురువారంనాటి రాత్రి మృతిచెందారు. ఆయన వయస్సు 50 సంవత్సరాలు. భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

ఆయన మృతికి సానుభావం ప్రకటిస్తూ స్థానిక ప్రింటింగు ప్రెస్సులను శుక్రవారం నాడు మూసివేశారు.

గుంటూరులో జరిగిన పారిశ్రామిక వేత్తల సమావేశంలో పార్లమెంటు సభ్యులు శ్రీ మద్ది సుదర్శనం ప్రసంగిస్తున్న దృశ్యం పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరావు, కలెక్టర్ శ్రీ ఎం వెంకటరత్నం, శ్రీ టి జాలయ్యలను కూడా చిత్రంలో చూడవచ్చు

విజయవాడలో ట్రాఫిక్ కంట్రోల్‌కు అదనపు సిబ్బంది

ప్రభుత్వాన్ని కోరినట్టు జిలా పోలీస్ సూపరింటెండెంట్ ప్రభాకరరావు వెల్లడి

పమిలీపట్టణం, డిసెంబర్ 10—

విజయవాడ పట్టణంలో ట్రాఫిక్ కంట్రోల్ నిమిత్తం, ఒక ఇన్‌స్పెక్టర్‌సబ్-ఇన్‌స్పెక్టర్, ఏడుగురు పోలీస్ హెడ్‌కానిస్టేబుల్స్, 143 మంది కానిస్టేబుల్స్ ఉద్యోగాలకు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరినట్టు కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు వెల్లడించారు.

ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని, ఇంటీరిం ప్రకారం ముగ్గురు హెడ్‌కానిస్టేబుల్స్, 45 మంది పోలీస్ కానిస్టేబుల్స్ ఉద్యోగాలకు అడ్‌హాక్ గ్రాంటు లభించినట్టు ఆయన తెలియజేశారు. జిల్లాలో పోలీసుల కృషిని ఆయన సమీక్షించారు.

జిల్లాలో పోలీసుల విధుల నిర్వహణ నిమిత్తం అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరడం జరిగినట్టు ఆయన చెప్పారు.

గుడివాడ కేంద్ర కార్యాలయంగా సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసరును, గన్నవరం కేంద్రంగా ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరును నియమించాలని కోరినట్టు ఆయన వెల్లడించారు. విజయవాడలోని కొత్త పోలీసు స్టేషన్‌కు నేర పరిశోధక సిబ్బందిని నియమించాలని కూడా అడిగినట్టు ఆయన ప్రకటించారు.

పటమటలో ఒక పోలీసు స్టేషన్, అగిరిపల్లి, రమణక్కపేట, పీనంకిలాకులలో మూడు బీట్ పోస్టులు ఏర్పాటు చేయాలని కోరినట్టు కూడా ఆయన చెప్పారు.

వసతి సౌకర్యాల కొరత

జిల్లాలో పోలీసులకు వసతి సౌకర్యాలు చాల తక్కువగా వున్నాయని ఆయన అన్నారు. బందరులో మాత్రం సాయుధ రిజర్వ్ దళాలకు వసతి సౌకర్యాలు పూర్తిగా వున్నాయని ఆయన చెప్పారు. విజయవాడలో 25 శాతం సాయుధ రిజర్వు దళాలకు, 20శాతం సివిల్ పోలీసులకు మాత్రమే ప్రభుత్వ క్వార్టర్స్ ఇవ్వబడినట్టు ఆయన వెల్లడించారు. ఏడు పోలీస్ స్టేషన్లలోను ఒక్కటి మాత్రం ప్రభుత్వ భవనంలో పని చేస్తున్నదని ఆయన వివరించారు.

కృష్ణా పుష్కరాలు

కృష్ణా పుష్కరాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి రప్పించబడిన నలుగురుసూపరింటెండెంట్లు 15 మంది డిప్యూటి సూపరింటెండెంట్లు, 40 మంది ఇన్‌స్పెక్టర్లు, 159 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, అరవందలమంది హెడ్‌కానిస్టేబుల్స్, 2,622 మంది కానిస్టేబుల్స్ గణనీయమైన కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.

కృష్ణా జిల్లా పోలీసుల వార్షిక క్రీడోత్సవాలు

మచిలీపట్టణం, డిసెంబరు 10 — కృష్ణా జిల్లా పోలీసులవార్షిక క్రీడోత్సవాలకు అధ్యక్షత వహించిన జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ పి. ఎస్. అనంత్, జిల్లాలోముఖ్యంగా పుష్కరాల సందర్భంగా పోలీసులు కావించిన మహత్తర కృషిని ప్రశంసించారు.

ఉత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీ పి. శ్రీనివాస్ శాస్త్రి, శ్రీ ప్రభాకరరావు నాయకత్వాన జిల్లాలో పోలీసులు చేస్తున్న అవిరళ కృషిని ప్రస్తుతించారు.

శ్రీమతి వేదవతి ప్రభాకరరావు, విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

సాయుధ రిజర్వ్ దళాలపోటీలో బందరు డివిజన్ ఛాంపియన్‌షిప్ సాధించగా తాలూకా పోలీస్ పోటీలలో బందరు సబ్ డివిజన్ గెలిచింది.

విజయవాడ డప్యూటి పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ నరసింహమూర్తి వందన రణర్పణం కావించారు.

గ్రామీణాభివృద్ధికి సహాయ సంస్థల కృషి

జిల్లా కలెక్టర్ శ్రీనివాసశాస్త్రి సూచన

మచిలీపట్టణం, డిసెంబరు 10—రోటరీ క్లబ్బులవంటి సహాయ సంస్థలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలలో ప్రముఖంగా కృషి చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీనివాసశాస్త్రి సూచించారు. పిల్లలకు పోలియో వేక్సినేషన్ వంటి సంఘసేవా కార్యక్రమాల నిమిత్తం కొన్ని ప్రాంతాలను ఎన్నుకొని పనిచేయాలని ఆయన అన్నారు,

స్థానిక రోటరీ క్లబ్బువారు ఏర్పాటు చేసిన ఒక సభలో ఆయన ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్థితిని పెంచుగు పరచడంలో నూతనఆదర్శాలను నెలకొల్పాలని, రైతులను కొన్ని ప్రదర్శనలు చూపి అధికోత్పత్తి విధానాలలో వారికి శిక్షణ ఇవ్వాలని సూచించారు.

క్లబ్బు అధ్యక్షులు డాక్టర్ టి. టి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షోపన్యాసమిస్తూ, ఒక గ్రామాన్ని తీసుకొని అక్కడ ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి క్లబ్బు కృషి చేస్తున్నట్టు చెప్పారు.

రోటేరియన్ శ్రీ ఎమ్. వి. సుబ్బారావు శ్రీ శాస్త్రిని సభికులకు పరిచయంచేశారు.

శ్రీ మద్దూరి శేషాచలం సభికులకు స్వాగతం చెబుతూ, రోటరీక్లబ్బు సంఘసేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఆదర్శప్రాయంగా వున్నట్టు చెప్పారు.

క్లబ్బు కార్యదర్శి శ్రీ పి. జె. రావు వందనసమర్పణ కావించారు.

కేంద్ర సహకారబ్యాంకి కార్యదర్శి సర్వీస్ రిజిష్టర్ పట్టివేత

మచిలీపట్టణం, డిసెంబర్ 10 — కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకి కార్యదర్శి అధ్యక్షుని సహకారంతో తన "పుట్టిన తేదీని" మార్చడానికి ప్రయత్నించాడన్న ఆరోపణపై దర్యాప్తు నిమిత్తం పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. శ్రీనివాసరావు, ఆయన (కార్యదర్శి) సర్వీస్ రిజిష్టరును వశపరచుకొన్నట్టు తెలుస్తున్నది.

బందరు హిందూ హైస్కూలు రికార్డులో వున్న ఆయన "పుట్టిన తేదీ"కి, సర్వీస్ రిజిష్టర్‌లోవున్న దానికి తేడా కనబడుతున్నట్టు పోలీస్ ఇన్‌స్పెక్టర్ చెప్పారు. దర్యాప్తు కొనసాగుతున్నదని ఆయన అన్నారు.

తూర్పుగోదావరిలో కుటుంబనియంత్రణ కార్యకలాపాలు

ఆదర్శప్రాయంగావున్నట్టువార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 10— భారత ప్రభుత్వ ప్రచారవిభాగ డైరెక్టరేటు కాకినాడ లయన్స్ క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యాన "కుటుంబ నియంత్రణ లక్ష్యవారం", "జాతీయ కుటుంబ నియంత్రణోత్సవం" గత బుధవారంనాడు జరిగాయి. ఈఉత్సవాలకు ప్రారంభోత్సవం చేసిన మునిసిపల్ చైర్మన్ శ్రీ పుట్టా వెంకటరమణమూర్తి ప్రసంగిస్తూ వేసక్టమీ, ట్యూబెక్టమీ" శస్త్రచికిత్సలను అధికసంఖ్యలో నిర్వహించడంలో తూర్పు గోదావరి జిల్లా దేశంలో ప్రథమ స్థానాన్ని పొందిందనితెలియజేశారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. దేశాయి తమ ప్రసంగంలో ప్రజలు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించుకోవడానికిగల సౌకర్యాలను సవివరంగా తెలియచేశారు.

పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ డి. రాధాకృష్ణారావు అతిథులకు స్వాగతం పలికారు.

కాకినాడ రోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీ పోతుల సుబ్బారావు, జిల్లా కలెక్టరు సతీమణి శ్రీ విద్యా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కాంతా కృష్ణన్, రంగరాయ మెడికల్ కాలేజి లెక్చరరు డాక్టర్ పి. చిరంజీవినీ కుమారి, లయన్సు క్లబ్బు ఉపాధ్యక్షులు శ్రీ కందె అప్పారావు ప్రభృతులు ప్రసంగించారు.

సభానంతరం జరిగిన "కవి సమ్మేళనం"లో శ్రీయుతులు ఎ. బోమనుందర్, ఎస్. సూర్యనారాయణశర్మ, కె. కామేశ్వరరావు, బి. రామారావు, జ్ఞానానందకవి, శ్రీమతి కె. కోదేశ్వరమ్మ ప్రభృతులు పాల్గొన్నారు.

మద్దిపాడు సమితిలో బడ్జెట్ కేటాయింపులు

మద్దిపాడు, డిసెంబరు 10— పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ మోపర్తి పున్నయ్య చౌదరి అధ్యక్షతన జరిగినది. 1969-70 సంవత్సరపు బడ్జెట్టును ఈకింది విధంగా ఆమోదించారు:

వ్యవసాయం : రు. 25,500 లు. పశుపోషణ : రు. 14 వేలు. రహదారులు : రు. 91 వేలు. శ్రీ సంక్షేమం: రు. 4740 లు విద్య : రు. 8,35 000 లు. ఋణాలు: రు. 3,79,170 లు. సాంఘిక సంక్షేమం : రు. 34,940 లు ఆరోగ్యం, పారిశుద్ధ్యం : రు. 80,450 లు. చిన్న నీటి వనరులకు : నాలుగు వేల రూపాయలు.

సమావేశానికి ఒంగోలు సబ్-కలెక్టరు శ్రీ రాఘవేంద్రరావు, శాసనసభ్యులు శ్రీ చింతా రామచంద్రారెడ్డి హాజరయారు.

రాజమండ్రి ఆర్టు సెంటరు సాంస్కృతికోత్సవాలు

'కీర్తిశేషులు' నాటకం, 'పెండింగ్ ఫైలు' నాటిక ఉత్తమ రచనలుగా గుర్తింపు

శ్రీ జి. ఎస్. ఆర్. మూర్తి, శ్రీ భానుప్రకాశ్ మంచి రంగస్థలి దర్శకులుగా పరిగణన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, డిసెంబరు 10—

నాలుగు రోజులపాటు ఇక్కడ జరిగిన సాంస్కృతికోత్సవాలలో రంగస్థలి ఉత్తమమయిన దర్శకులుగా విజయవాడకు చెందిన శ్రీ జి. ఎస్. ఆర్. మూర్తిని, హైదరాబాద్‌కు చెందిన శ్రీ భానుప్రకాశ్‌ను గుర్తించి, సత్కరించారు.

శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ వ్రాసిన "కీర్తిశేషులు" నాటకం, శ్రీ కొర్రపాటి గంగాధరరావు వ్రాసిన "పెండింగ్ ఫైల్" నాటిక ఉత్తమమయిన రచనలుగా ఎన్నికయాయి.

వీటిని విజయవాడ ర. స. న. సమాఖ్యవారు, టికెట్ చెకింగ్ స్టాఫ్ అసోసియేషన్‌వారు ప్రదర్శించారు.

ఈ నాటకోత్సవాలను ఇక్కడి హోప్ అవ్వర ఆడిటోరియంలో రాజమండ్రి కల్చరల్ ఆర్టు సెంటరువారు నిర్వహించారు.

శ్రీ జూపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన బహుమతి ప్రదానోత్సవం సభ జరిగినది. సినీనటుడు శ్రీ హరనాథ్ ఈ సందర్భంగా ప్రసంగించారు.

శ్రీ కొండవల్లి భాస్కరరావు, శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ మాట్లాడిన పిదప రాజమండ్రి వాణిజ్యసంఘపు అధ్యక్షులు శ్రీ కొప్పూరి నాగిరెడ్డి కల్చరల్ ఆర్టు సెంటరు వారు ఈ వార్షిక పోటీల సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. కల్చరల్ ఆర్టు సెంటరు వ్యవస్థాపకులు శ్రీ దాకారపు సుబ్బారావు నివేదికను సమర్పించారు. శ్రీ మిరియాల వెంకటేశ్వరరావు వందన సమర్పణం చేశారు.

ఫలితాలు, నాటకాలు

ఉత్తమ ప్రదర్శన : కళారాధన, హైదరాబాద్‌వారి "సుడిగాలి".

ద్వితీయ బహుమతి : ర.స.న. సమాఖ్య, విజయవాడ వారి "కీర్తిశేషులు".

ఉత్తమ నటుడు : కళారాధన, హైదరాబాద్‌వారి "సుడిగాలి" లో చంద్రం పాత్రధారి శ్రీ భానుప్రకాశ్.

ద్వితీయ నటుడు; ర.స.న. సమాఖ్యవారి "కీర్తిశేషులు" లో మురారి పాత్రధారి శ్రీ ఎస్. బాసుదేవరావు.

ఉత్తమ నటి: కళారాధన, హైదరాబాద్‌వారి "సుడిగాలి" లో ఉష పాత్రధారిణి కుమారి కె. లక్ష్మి.

ద్వితీయ నటి: శ్రీ నివాస కళా నిలయం పోలవరంవారి "సప్తపది" లో శారద పాత్రధారిణి కుమారి యు. విజయలక్ష్మి

ఉత్తమ హాస్యనటుడు ; రాపుజీ ప్రొడక్షన్స్ "ఆరజీ"లో విశ్వపతి పాత్రధారి శ్రీ రాపుజీ.

ఉత్తమ రంగాలంకరణ : స్నేహలత, పిఠాపురం వారి "కప్పలు".

నాటికలు

ఉత్తమ ప్రదర్శన : కళారాధన, హైదరాబాద్‌వారి "గాలిపటం"

ద్వితీయ ప్రదర్శన : రాఘవ కళా నిలయం వారి "మాటవరహాసు" — విజయబోలు.

ఉత్తమ నటుడు : కళారాధన—హైదరాబాద్‌వారి "గాలిపటం"లో సుమతి పాత్రధారిణి కుమారి కె. లక్ష్మి.

ద్వితీయ నటుడు: దుర్గాఆర్టు థియేటర్సు, రాజమండ్రి వారి "జ్వలితజ్వాల"లో విశ్వం పాత్రధారి శ్రీ పి. ఎస్. భాస్కరరావు.

ఉత్తమ నటి : కళారాధన—హైదరాబాద్‌వారి "గాలిపటం"లో సుమతి పాత్రధారిణి శ్రీమతి అనూరాధ.

ఉత్తమహాస్యనటుడు: ప్రెండ్సు యూనియన్ డ్రామెటిక్, కల్చరల్ క్లబ్బు వెనుకొండ వారి "ఇంటి దొంగలు"లో సోమేశం పాత్రధారి డాక్టరు పి. నరసింహారావు.

శ్రీయుతులు విన్న కోటరామన్నవంతులు, ఎం. సూర్యనారాయణ నాటకాలకు; రామారావు, ఎం. సుబ్బరాజు నాటికలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

హైద్రాబాద్ స్థాయీ సంఘం సభ్యుల నిరశన దీక్ష విరమణ

హైదరాబాద్, డిసెంబరు 10 — హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన 11 మంది స్థాయీ సంఘం సభ్యులు నిన్న ప్రారంభించిన 24 గంటల నిరశనదీక్షను రెండు గంటల తరువాత మేయర్ శ్రీమతి కుముద్ నాయక్ కోర్యం ఫలితంగా విరమించారు.

ఆకాశవాణి

గురువారం, డిసెంబర్ 12

విజయవాడ

357 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం-ప్రసార విశేషాలు. 6-40 అంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి, 6-50 పొలం పనులు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 8-00 అంగ్లంలో వార్తలు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-30 అంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 అంగ్లంలో వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామలక్ష్మి, 6-30 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 పంటసీమలు, 7-45 ఎంఎస్. సుబ్బులక్ష్మి, 8-30 రేడియో న్యూస్‌రీల్, 9-00 ఆంగ్లంలో వార్తలు. 9-15 గానసుధ. 10-30 ఆంగ్లంలో వార్తలు. 10-35 జనగణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం-మంగళధ్వని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతశిక్షణ, 7-30 సంస్కృతపాఠం, 7-45 వాద్యసంగీతం, 7-55 సూక్తిముక్తావళి, 8-00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 డి. సరోజ, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 చిత్రసీమ, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-25 ముఖ్య ప్రకటనలు, 6-30 బాలవిహార్, 7-00 తెలుగులో వార్తలు. 7-15 పురాణ కాలక్షేపం, 7-30 దేశభక్తి గేయాలు. 8-30 పరిపయ సత్రం, 8-45 జానపద గేయాలు, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 డి. సరోజ, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-40 వాతావరణసూచన జనగణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

238 మీ (1060 కిలోసై)

మ॥ 2-00 షేక్ దావూద్ : దర్బార్ 2-10 ఉర్దూలో వార్తలు, 2-50 సుగం సంగీతం, సా॥ 3-00 షేక్ దావూద్: దర్బార్, 3.15 రేడియో న్యూస్ రీల్, 9-00 చిత్రపటాలే, 9-15 ఉర్దూలో వార్తలు, 10-30 జన గణ మన ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం-మంగళధ్వని, 6-30 నేటి కార్యక్రమ వివరణ వాతావరణ సూచన, 6-40 అంగ్లంలో వార్తలు, 7-00 వాద్య సంగీతం, 8-45 గీతమంజరి 10-55 అంగ్లంలోవార్తలు, 12-00 జానపదగేయాలు 1-30 చిత్రగానం, 1-45 వాద్యగోష్ఠి, సా॥ 5-30 కార్మికుల కార్యక్రమం, 6-00 విరామ సంగీతం, 6-15 కార్యక్రమ వివరణ, 6-45 చిత్రగానం, 7-30 వ్యవసాయదారులకు, 9-00 అంగ్లంలోవార్తలు, 11-00 జన గణ మన ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-57 వందేమాతరం-మంగళధ్వని, 7-00 తెలుగులో వార్తలు, 8-15 అంగ్లంలో వార్తలు, మ॥ 1-30 అంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 అంగ్లంలో వార్తలు, 6-30 మహిళా మండలి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత పంజరి, 7-30 వాద్యసంగీతం, 8-15 రేడియో న్యూస్ రీల్, 9-00 అంగ్లంలో వార్తలు, 9-15 ఢిల్లీ నుంచి రిలే. 10-30 అంగ్లంలో వార్తలు. 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు ప్రకటన

నెం॥ Ts/19/68-69/MDK/28/23/ 1965-66, పబ్లిక్ వర్క్సు కార్యాలయము

తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్, రెడ్‌హిల్సు, హైదరాబాదు-4, ఆం. ప్ర.

సీలుచేసిన టెండర్లు, రిజిష్టరుచేయబడిన కంట్రాక్టర్ల నుండి మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థల (Firms Of Repute) నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు, టి. ఐ. పి. సర్కిల్‌చే సాయంత్రము 3.00 గంటలలోపు ఈ కింద ఇవ్వబడిన తేదీన చేరేటందుకు ఆహ్వానింపబడినది. టెండరు అదే దినము సాయంత్రము 3.30 గంటలకు తెరువబడును. కంట్రాక్టర్లచే వియమింపబడిన ఏజంట్లు రావచ్చును.

వరుస నెం.	పని పేరు	కంట్రాక్టు ఎద్దతి	పని పూర్తిచేయు కాలము.	దరావత్తు రొక్కం రు.	టెండరు వర్తకము ఫీలువ రు.	టెండరు స్వీకరించే తేదీ.	టెండరు వర్తకము అమ్మకపు తేదీలు.	టెండరు వర్తకములు దరఖాస్తు స్వీకరించే తేదీ	Remarks
1.	నరంజ నదిపైన వంతెన రెగ్యులేటరు యొక్క ఎడమ కాలువ మట్టిపని, జహీరాబాద్ తాలూకా మెదకుజిల్లా	K2	6 నెలలు	5,250	29-60	31-12-68	23-12-68 నుంచి 26-12-68	17-12-68	
2.	నరంజ నదిపైన వంతెన రెగ్యులేటరు యొక్క ఎడమ కాలువపైన క్రాసు డ్రైనేజి పనులు నిర్మించుట. జహీరాబాద్ తాలూకా మెదకు జిల్లా,	K2	6 నెలలు	5,700	25-75	31-12-68	23-12-68 నుంచి 26-12-68	17-12-68	

1. టెండరు పైన ఇవ్వబడిన కాలములో ఆఫీసు పనిచేయు దినములలో సూపరింటెండింగ్ ఇంజనీరు, టి. ఐ. పి. సర్కిల్ హైదరాబాదునుంచి తీసుకొనవచ్చును.
2. టెండరు ఇవ్వని పరిస్థితిలో కూడా టెండరు విలువలు తిరిగి ఇవ్వబడదు.
3. టెండరు మెడాలు విలువ ఈ క్రింద చూపించిన హెడ్డుకు కట్టవలెను.

ఫేవరీ ఆఫ్: ఇ ఇ. హైదా మెదకు, యు-రెమిటెన్సెస్-III-ఓ. ఆర్

సూపరింటెండింగ్ ఇంజనీరు,

పి. డబ్ల్యు. డి. తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్, హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్. 29-11-68.

"జలుబును పోగొట్టుటకు నేను విక్స్ వేపొరబ్‌ను నమ్ముకొంటాను"

"ఈమధ్య మా అబ్బాయికి ఎక్కువ జలుబు చేసి మలుపుగా తిరిగినకొలేక పోయేవాడు. నేను వానికి ఎన్నో రకాల మందులను వాడేను. కాని వాటివలన ఏమీ తగ్గలేదు. అప్పుడు, విదేశాలనుండి తిరిగి వచ్చిన మా డాక్టరుగారి చిన్న అబ్బాయి గోపాలం విక్స్ వేపొరబ్ సీసాను యిచ్చి నన్ను వాడమన్నాడు. పాపం, అతను మా యింట్లోకి వచ్చి దానిని మా అబ్బాయి ముక్కుమీద, గొంతుకమీద, ఛాతీమీద ఎలా రుద్దాలో కూడ చెప్పేడు. మర్నాడు ఉదయానికి మా అబ్బాయి జలుబు పూర్తిగా పోయి, హాయిగా ఊపిరి పీల్చుకొంటూ లేచేడు.

ఆ అనుభవము తరువాత, జలుబును పోగొట్టుటకు విక్స్ వేపొరబ్ మహా మంచి మందని నేను నమ్ముకొంటున్నాను. నేను ఎల్లప్పుడూ ఒక విక్స్ వేపొరబ్ సీసాను అందుబాటులో ఉంచుకొంటాను."



వాడుటకు సూచనలు: విక్స్ వేపొరబ్‌ను వాడు పడుకోబోయేముందు రుద్దండి


దానిని వాని ముక్కుమీద, రెండు వైపులా రుద్దండి
....వాని గొంతుక మీద, ఛాతీమీద రుద్దండి
....వాని వీపు అంతటి మీద రుద

ఫాదర్ ఫెర్రర్‌కు వీసా ఇచ్చినది కేంద్రం

సావధాన తీర్మానానికి జవాబిస్తూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

ప్రభుత్వ వైఖరికి నిరసన సూచకంగా జనసంఘ్ పార్టీ సభ్యుల వాకౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 10—

ఫాదర్ ఫెర్రర్ విషయంలో ప్రభుత్వ విధానానికి నిరసన సూచకంగా రాష్ట్ర అసెంబ్లీలోని జనసంఘ్ సభ్యులు ముగ్గురు నిన్న సభనుంచి వాకౌట్ చేశారు.

శ్రీయుతులు ఎ. మాధవరావు (జన [illegible] గోవిందరావు (కమ్యూనిస్టు) [illegible] ప్రవేశపెట్టిన సావధాన [illegible] ముఖ్యమంత్రి సమాధానం [illegible] వెంటనే జనసంఘ్ సభ్యులు [illegible] చేశారు.

రాష్ట్రంలో ఫాదర్ ఫెర్రర్ వుండకూడదు అనేటు వ్యతిరేకించడానికి ప్రధాన కారణం అయిన (ఫాదర్ ఫెర్రర్) సంఘ వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నట్టు తెలియడమేనని శ్రీ ఎ. మాధవరావు తమ వివరణలో పేర్కొన్నారు.

ఫాదర్ ఫెర్రర్‌కు రాష్ట్రంలో అనుమతి ఇవ్వడం తెలివైన పనికాదని, దేశభద్రతా దృష్టితో చూసినపుడు అది సరికాదని తేలుతున్నదని శ్రీ గోవిందరావు వివరించారు.

విదేశీయులకు వీసా మంజూరుచేసే అధికారం కేంద్ర ప్రభుత్వానిదని ఫాదర్ ఫెర్రర్‌కు కేంద్రం సంవత్సరంపాటు వీసా మంజూరు చేసిందని ముఖ్యమంత్రి తమ సమాధానంలో చెప్పారు.

అయితే ఆర్థిక సలహాసంఘం ఇంటీరియం నివేదిక గురించి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రవేశపెట్టిన మరొక సావధాన తీర్మానానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానంతెబుతూ, వివేదికనిరుత్సాహకరంగా వున్నదని పేర్కొన్నారు. ప్రయోజనీయుల ఫోర్‌లో, ఎస్టేట్ డ్యూటీలను రాష్ట్ర వాటా తగ్గించబడిందని ఆయన వెల్లడించారు. అయితే వీటికంటే ముఖ్యమైన అంశం, ఋణాలను తిరిగి చెల్లించాలని కమీషన్ సూచించడమని ఆయన చెప్పారు. ఋణాల చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వంపై అత్యధికభారం కాగలదని, మరొక పాయింటు యివ్వమని ప్రభుత్వం కోరుతున్నదని ఆయన వెల్లడించారు.

కె. సి. కెనాల్ క్రింద పెనాల్టీల వసూలు నిలిపివేత

శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు ప్రభృతులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానం చెబుతూ వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, రైతులు కోరినపక్షంలో కె. సి. కెనాల్ క్రింద విధించబడిన పెనాల్టీలను తాత్కాలికంగా నిలిపివేయగలమని పేర్కొన్నారు.

అంతకు ముందు శ్రీయుతులు ప్రగడ కోటయ్య, ఎన్. గణేశ్వరరావు, ఎస్. పి. నాగిరెడ్డి, పూల సుబ్బయ్య, జి. తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ కె. సి. కెనాల్, కృష్ణాడెల్టా, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకాలో అనుమతిలేకుండా సాగుచేసిన భూములపై పెనాల్టీ విధించరాదని కోరారు.

కె. సి. కెనాల్ క్రింద అయకట్టు పునర్విభజనం జరగనందున రైతులు పెక్కు ఇక్కట్లకు గురి అవుతున్నారని శ్రీ పి. తిమ్మారెడ్డి ఫిర్యాదు చేశారు.

కొత్త జిల్లా ఏర్పాటు

శ్రీ సిహెచ్. వెంగయ్య ప్రవేశపెట్టిన ఒక సావధాన తీర్మానానికి రెవిన్యూమంత్రి సమాధానం చెబుతూ, నెల్లూరు, గుంటూరు, కర్నూలు జిల్లాలను పునర్విభజించి కొత్త జిల్లా ఏర్పాటుచేయడంపై ఆయా జిల్లా కలెక్టర్ల అభిప్రాయాలను కోరడం జరిగినట్టు చెప్పారు. నెల్లూరు, కర్నూలు జిల్లాల కలెక్టర్ల నివేదికలు వచ్చాయని గుంటూరు జిల్లా కలెక్టర్ నివేదిక అందవలసి వున్నదని ఆయన చెప్పారు. గుంటూరు జిల్లా కలెక్టరీ నివేదిక అందిన వెంటనే ఆ విషయంలో రెవిన్యూ బోర్డుతో సంప్రతింపగలమని ఆయన వివరించారు.

ప్రజాభిప్రాయాన్ని స్వీకరించకుండా జిల్లాల పునర్విభజన జరుగుతున్నదని, కర్నూలు జిల్లా ప్రజల అభిప్రాయం పునర్విభజనకు వ్యతిరేకంగా వున్నదని తీర్మానాన్ని ప్రవేశపెడుతూ శ్రీ వెంగయ్య చెప్పారు.

వరంగల్‌లో ఒకస్థలం నుంచి 23 హరిజన కుటుంబాలను తొలగించిన విషయంపై తాను వరంగల్ మున్సిపాలిటీ అధికారులతో చర్చించగలనని రెవిన్యూ మంత్రి, డాక్టర్ టి. ఎస్. మూర్తి తెచ్చిన ఒక సావధాన తీర్మానానికి సమాధానం చెప్పారు.

ఏజెన్సీ రికార్డు ప్రకారం ఆ భూమి ఒక శ్రీ అధికారిలో వున్నది. అసిడే దానికి పన్నులు చెల్లిస్తున్నది. మున్సిపల్ ఆస్తి అయినట్లు ఎక్కడ తెలియడంలేదు" అని ఆయన చెప్పారు. ఈ విషయంలో తాను పూర్తి పరిశీలన జరిపి, తగిన చర్య గైకొనగలనని ఆయన చెప్పారు.

అంతకుముందు తీర్మానంపై మాట్లాడుతూ డాక్టర్ టి. ఎస్. మూర్తి ప్రభుత్వం [illegible] హరిజనులు గుడిశలు వేసుకుని [illegible] రని. మున్సిపాలిటీ ఒక ధనవంతుడికి అక్కడ భవనం నిర్మించడానికి అనుమతి నిచ్చిందని ఆ వ్యక్తి హరిజనులను అక్కడ నుంచి తొలగించాడని పేర్కొన్నారు. తూమి ప్రభుత్వానికి చెందినదని డాక్టర్ మూర్తి స్పష్టపరచారు.

అదనపు భూమిశిస్తు సవరణ బిల్లు

శాసనమండలిలో అసంపూర్తి చర్చ

హైదరాబాద్, డిసెంబరు 10— ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ రెవిన్యూ (ఎడిషనల్ అసెస్‌మెంట్) సవరణ బిల్లుపై నిన్న రాష్ట్ర శాసనమండలిలో అసంపూర్తిచర్చ జరిగింది.

అదనపు భూమిశిస్తువసూలుకు ప్రభుత్వం ఉద్దేశించిన సవరణ గురించి రెవిన్యూ, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు వివరించారు.

గత సంవత్సరం భూమిశిస్తు హెచ్చింపు బిల్లు పరిశీలనకు వచ్చినప్పుడే ప్రభుత్వం ఇప్పుడు చేయదలచిన సవరణ అంశం గురించి ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసులో కొందరు సభ్యులు సూచించడం జరిందని, అయితే ప్రభుత్వం ఆ సలహాను అప్పుడు పెడచెవిని పెట్టిందని కాంగ్రెసు సభ్యుడు శ్రీ పాండజన్యం విమర్శించారు. ఇప్పటికి అయిన సవరణను సభ ముందుకు తెచ్చినందుకు రెవిన్యూమంత్రిని ఆయన అభినందించారు.

సవరణను స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి. వెంకట నారాయణ తీవ్రంగా విమర్శించారు. అదనపు భూమిశిస్తు చట్టంపై సుప్రీంకోర్టు విచారణలోవున్న కేసు పూర్తి అయేవరకు ప్రభుత్వం వేచిచూడాలని ఆయన కోరారు.

జనసంబంధి శాఖామంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ రి ప ఫొటోగ్రఫీ మహాసభలను ప్రారంభిస్తున్న దృశ్యం: ప్రభుత్వ కార్యదర్శి శ్రీ భగవాన్‌దాసు, కలెక్టర్ శ్రీ యం. వెంకటరత్నం, పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడులను చిత్రంలో చూడవచ్చు

క్రీడాభిరామం

మొదటి టెస్టుపై టీలో వెస్టిండీస్ విజయం

ఆస్ట్రేలియాకంటె 125 పరుగుల ఆధిక్యం

బ్రిస్బేన్, డిసెంబర్ 10—

ఆస్ట్రేలియా, వెస్టిండీస్ జట్ల మధ్య మొదటి క్రికెట్ టెస్ట్ పోటీలో వెస్టిండీస్ జట్టు ఆట నాలుగవరోజు అయిన నేడు 125 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించింది.

ఆదివారంనాడు ఆట ఆఖరుకు ఏడు వికెట్లకు 298 పరుగులుచేసి బ్యాటింగ్ చేస్తున్న వెస్టిండీస్ జట్టు నేడు మొత్తం 353 పరుగులుచేసి అంతా అవుటయారు.

అనంతరం ఆస్ట్రేలియా బ్యాటింగ్ ప్రారంభించి లంచ్ విరామ సమయానికి ఒక వికెట్టు నష్టానికి 27 పరుగులు చేసింది.

ఆస్ట్రేలియా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ రెడ్‌పాత్ 18 పరుగులుచేసి సోబర్స్ బౌలింగ్‌లో లాయిడ్ బంతి పట్టుకోగా అవుటయాడు.

ఆస్ట్రేలియా తరోజు ఆటకు ఆరు నిమిషాలు ముందుగా 240 పరుగులకు మొత్తం వికెట్లు కోల్పోయింది. తుది స్థోరు వివరాలు వెస్టిండీస్: మొదటి ఇన్నింగ్స్‌లో 296, రెండవ ఇన్నింగ్స్ 353, ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ 284, రెండవ ఇన్నింగ్స్ 240

స్టేట్ వాలీబాల్ పోటీలు

విజయవాడ జట్టుకు ఛాంపియన్‌షిప్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జగ్గయ్యపేట, డిసెంబరు 10— మొన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలీబాల్ ఫెనల్సు పోటీలో దక్షిణ-మధ్య రైల్వేకు చెందిన విజయవాడ జట్టు బి. ఎస్. ఎస్. పుంగనూర్ జట్టును 10_15, 13_15, 15_7, 15_4, 15_2 స్కోరుతో ఓడించి ఛాంపియన్ షిప్‌ను గెలుచుకున్నది.

సెమీ ఫైనల్సులో 15_9, 4_15, 15_10 15_4 స్కోరుతో బి. ఎం. ఎస్. పుంగనూర్ జట్టు బి. వి. బి. ఎ. కర్నూలు జట్టును, 16_14, 15_11, 15_11, స్కోరుతో విజయవాడ జట్టు టి. వి. బి. సి. రేపల్లె జట్టును ఓడించాయి.

ఆతిథ్యస్థాయిలో పాల్గొనే టీముల పేర్లు ఈ నెల 16వ తేదీన ప్రకటిస్తారని అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ పి. వెంగల్‌రెడ్డి తెలియజేశారు.

14వ ఆంధ్ర వాల్ బ్యాడ్మింటన్ స్టేట్ ఛాంపియన్‌షిప్ పురుషుల. బాలుర, మహిళల టోర్నమెంట్సు నేటినుంచి ఈ నెల 14వ తేదీ వరకు జరుగుతాయి.

విజయవాడలో క్రికెట్ మ్యాచ్

విజయవాడ, డిసెంబర్ 10— గత అదివారం ఫ్రెండ్స్ యూనియన్‌కు, విన్నర్స్ క్లబ్‌కు జరిగిన క్రికెట్ మ్యాచ్ డ్రా అయినది ఫ్రెండ్స్ యూనియన్‌లో బోస్‌బాబు (48) పురుషోత్తం (28) భీమరాజ్ (53) శంకర్ (15) బాగా బ్యాట్ చేశారు. బోస్‌బాబు (3 కి 24) శంకర్ (3 కి 5) పురుషోత్తం (1 కి 8) బౌలింగ్‌లో కూడా రాణించారు. బోస్‌బాబు బ్యాటింగ్ వల్లనూ శంకర్ బౌలింగ్ వల్లనూ అవతల జట్టు విజయం చేకూర్చలేకపోయినది.

స్కోరు: ఫ్రెండ్స్ యూనియన్ 209 కి (బోస్‌బాబు 48) అరుణ్ కుమార్ 27. భీమారాజ్ 53, శంకర్ 15, పురుషోత్తం 28) విన్నర్స్ XI 116 కి 8 (వాగేశ్వరరావు 31 ఎస్. బోస్‌బాబు 3 కి 24. సిహెచ్. శంకర్ 3 కి 5, పి. పురుషోత్తం 1 కి 8)

విజయవాడలో అగ్నిప్రమాదం

విజయవాడ, డిసెంబరు 10— నేడు మధ్యాహ్నం కృష్ణలంక అగ్నిమాపక కార్యాలయానికి రెండువందల గజాలదూరంలో అగ్నిప్రమాదం జరిగింది.

ఒక ఇల్లు పూర్తిగా దగ్ధమయినది సుమారు అయిదువేల రూపాయల ఆస్తి నష్టమయినది.

శ్రీ అప్పారావుకు 'ఆంధ్రశ్రీ'

సరసాపురంలో రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీల ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, డిసెంబరు 10— 22వ రాష్ట్ర వెయిట్‌లిఫ్టింగ్, "ఆంధ్రశ్రీ 1969" పోటీలు మొన్న ఇక్కడి శ్రీ మదనగోపాలస్వామి ఆలయ ఆవరణలో జరిగాయి.

కృష్ణాజిల్లాకు చెందిన శ్రీ కె. అప్పారావును 1968-69 "ఆంధ్రశ్రీ"గా ఎన్నుకున్నారు.

స్థానిక న్యాయవాది శ్రీ అంబాల వెంకట్రాయుడు పోటీలకు ప్రారంభోత్సవం కావించారు.

మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ చెరుకూరి లక్ష్మణరావు విజేతలకు బహుమతులను పంచారు.

రాష్ట్ర వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. రంగదాసు చౌదరి, తూర్పు గోదావరి జిల్లా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ వి. ఎస్. ఆర్. కేనయ్ ఈ సందర్భంగా ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి శ్రీ డి. అహమ్మదాలీరావు వందన సమర్పణం చేశారు.

ఫలితాలు

ఫ్లై వెయిట్: మొదటి మూడు స్థానములకు పరుగనగా శ్రీ ఎన్. లక్ష్మణరావు, శ్రీ జి. శ్రీనివాస ప్రసాద్, శ్రీ ఎ. అగస్త్యయ్య.

బెంటమ్ వెయిట్: శ్రీ కె. వెంకటరాజు శ్రీ ఎం. సుబ్బారావు, శ్రీ ఎం. అప్పారావు.

ఫెదర్ వెయిట్: శ్రీ ఎం. ఎ. దీన్, శ్రీ ఎస్. కోరా విశ్వనాథం, శ్రీ వి పయిడితల్లి.

లైట్ వెయిట్: శ్రీ కె. ఆర్. ఆర్. మోహనరావు. శ్రీ జి. రామకోటేశ్వరరావు. శ్రీ ఎన్. అప్పారావు.

మిడిల్ వెయిట్: శ్రీ ఆర్. సూర్యనారాయణ, శ్రీ కె. శామ్యూల్, శ్రీ వి. పయిడితల్లి.

లైట్ హెవీ: శ్రీ పి. పూర్ణచంద్రశేఖరరావు.

మిడిల్ హెవీ: శ్రీ ఎస్. ఆర్. రామదాసు.

హెవీ వెయిట్: శ్రీ వి. ఎస్. ఆర్. కేనయ్, శ్రీ డి. రామారావు,

శ్రీ వి. ఎస్. ఆర్. కేనయ్ ప్రస్సులో లోగడ కంటె 2_5 కిలోలు ఎక్కువతో రికార్డు అధిమించారు.

బాంటం వెయిట్ జర్క్‌నందు లయిదు కిలోలు ప్రెస్సునందు 2.5 కిలోలు ఎక్కువ. శ్రీ వెంకటరాజు (కాకినాడ) రికార్డు అధిగమించారు.

లైట్ వెయిట్ జర్క్‌లో 2.5 కిలోలు ఎక్కువ శ్రీ కె. ఆర్. ఆర్. మోహనరావు రికార్డు అధిగమించారు.

మిడిల్ వెయిట్ ప్రస్సులో అయిదు కిలోలు జర్క్‌లో 7.5 కిలోలు ఎక్కువ శ్రీ ఆర్. సూర్యనారాయణ రికార్డు అధిగమించారు.

శరీర సౌష్ఠవ పోటీలో షాట్‌పెన్ క్లాసులో మొదటి మూడు స్థానాలను ఎరగనగా శ్రీ ఎం. ఎల్. శంకరరావు. శ్రీ పి. కృష్ణమూర్తి. జి. మోహనరావు.

మిడిల్‌పెన్ క్లాసందు: శ్రీ కె. అప్పారావు, శ్రీ ఎం, సత్యనారాయణ. శ్రీ డి. వి. రమణ.

టాల్‌పెన్ క్లాస్: శ్రీ వి. వీరరాజు. శ్రీ కె. శామ్యూల్. శ్రీ ఎస్ వెంకట్రావు

డాక్టరు ఆవంచ కేశవరావు ఏర్పాటు కావించిన "రజత రోలింగు షీల్డు"ను బాంటం వెయిట్ ప్రథమ శ్రేణిలో వచ్చిన శ్రీ కె. వెంకటరాజు (తూర్పు గోదావరి) వీరు ప్రదానం చేశారు.

శరీర సౌష్ఠవం పోటీలో పాల్గొని షాట్‌పెన్ క్లాస్‌లో ప్రథమునిగా ఎన్నికయిన శ్రీ ఎం. ఎల్. శంకరరావుకు స్థానిక లయన్సు క్లబ్‌వారు స్పెషల్ షీల్డు బహూకరించారు.

పార్టీకి పోనికలిగిస్తున్న ఉగ్రవాదులు

బెంగాల్ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి దాస్ గుప్తా విమర్శ

కలకత్తా, డిసెంబర్ 10— పీకింగ్ రేడియో ప్రచారం నుంచి బలాన్ని పొందిన పార్టీకి హానికలిగిస్తున్న ఉగ్రవాదుల చర్యలను పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ప్రబోద్ దాస్ గుప్తా తీవ్రంగా విమర్శించారు.

పీకింగ్ రేడియో కొనసాగిస్తున్న ప్రచారమే వారికి (ఉగ్రవాదులకు) ఆవేశాన్ని స్ఫోందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

"పీకింగ్ రేడియో ప్రచారం పార్టీ అంతరంగిక వ్యవహారాలపై జోక్యం చేసుకోవడమే కాక దేశంలోని వాస్తవిక దృక్పథానికి విరుద్ధమని తమ పార్టీ అభిప్రాయపడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర పార్టీ 11 వ సమావేశంలో సమర్పించిన నివేదికలో ఆయన ఈ విషయాలు వెల్లడించారు.

ఉగ్రవాదులు రాష్ట్రంలోని మధ్యంతర ఎన్నికలను బహిష్కరిస్తున్నామని నినాదాలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బలంపెరగడానికి దోహదించేస్తున్నారని ఆయన విమర్శించారు.

తమ తప్పు దిద్దుకొనడానికి వారికి పెక్కు అవకాశాలు ఇచ్చాము. పార్టీ వ్యతిరేక చర్యలు జరిపినవారిని మాత్రమే మేము బహిష్కరించాం అని ఆయన అన్నారు.

కార్యదర్శి నివేదికపై జరిగిన చర్చలో నిన్న రెండవ రోజున 36 మంది సభ్యులు పాల్గొన్నారు.



ఉయ్యూరులో కీర్తిశేషులు శ్రీ వెలగపూడి రామకృష్ణ చిలాధస్మ పెటికను ఉరేగిస్తున్న దృశ్యం

శ్రీ కాకుళం ఏజన్సీలలో గిరిజనుల దాడులు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 10— శ్రీకాకుళం ఏజన్సీలలో గిరిజన విప్లవకారులు తమ విప్లవ స్థావరాలను ఎప్పటికప్పుడు మధ్యప్రదేశ్, ఒరిస్సా సరిహద్దులకు మార్చుచేస్తున్నారని, ఫలితంగా వారిని అరెస్టు చేయడం పెద్ద సమస్యగా పరిణమించినదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న అసెంబ్లీలో శ్రీ మాలె వెంకటనారాయణ, తదితరులు తెచ్చిన సావధాన తీర్మానానికి సమాధానంగా తెలియజేశారు.

విప్లవకారుల చర్యలను అణచి వేయడంలో పోలీసులతో సహకరించవలసిందిగా ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గిరిజన విప్లవకారుల నాయకుడు శ్రీ వేంపాటి సత్యనారాయణ ఇంకా ఎట్టబడలేదని, అయితే, గిరిజన దాడులలో సంబంధమున్న అనేకమంది గిరిజనులను పోలీసులు అరెస్టు చేసినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు.

శ్రీ గౌతు లచ్చన్న: స్థానిక అధికారుల దుష్కృత్యాలను ఆ ప్రాంతంలో విప్లవకారులు ఆసరాగా తీసుకొనడంలేదా? అవినీతిగా వ్యవహరిస్తున్న అధికారులను లొంగించడం అవసరమని మీరు భావించడం లేదా?

ముఖ్యమంత్రి: నిజమే, ఇది కొంత వరకు వాస్తవం.

శ్రీ వేంపాటి సత్యనారాయణ నాయకత్వాన జరిగిన గిరిజన విప్లవకారుల దాడుల వివరాలను ఆయన తెలిపారు.

పరంగల్లు ప్రాంతంలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

రు. 16 లక్షలు మంజూరుచేసినట్టు అసెంబ్లీలో మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 10— వరంగల్లు ప్రాంతంలో మంచినీటి సౌకర్యం కల్పన సమస్యను పరిష్కరించడానికి సంబంధించిన వివిధ పథకాలకు ప్రభుత్వం రు. 16 లక్షలను మంజూరు చేసినట్టు మునిసిపల్ పరిపాలనా మంత్రి శ్రీ ఎన్. చెంచురామ నాయుడు నిన్న అసెంబ్లీలో వెల్లడించారు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి, పి. జంగారెడ్డి, మరికొందరు సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి మంత్రి సమాధానమిస్తూ ఈ విషయం చెప్పారు.

మునిసిపాలిటీలోని ఖిల్లా ప్రాంతంలో బోరింగ్‌బావులతోపాటు, పట్టణంలో నాలుగు నేల బావులను పునరుద్ధరించడం జరిగిందని మంత్రి చెప్పారు.

పెద్ద మొత్తంలో నీటిని వినియోగించే వారికి సరఫరా చేసే నీటిని తగ్గించి, దానిని వ్యక్తిగత వినియోగదారులకు మళ్ళించడం జరిగిందని మంత్రి చెప్పారు. ప్రభుత్వ రిగ్గులను వినియోగించి స్వంతంగా బావులను నిర్మించుకొన వలసిందిగా పెద్ద ఎత్తున నీటిని వినియోగించే వారికి సలహా ఇచ్చినట్టు మంత్రి తెలియజేశారు.

ఎరువుల వాడకానికి ఉత్పత్తి ఋణాల పథకం

డిసెంబరు 10 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో అమలుకు కోరమాండల్ కంపెనీ నిర్ణయం

టన్నుకు 40 రూపాయల వరకు ధర తగ్గింపు

సూర్యాపేట, డిసెంబర్ 10—

ఆంధ్రప్రదేశ్‌లోని రైతులలో ఎరువులవాడకాన్ని ప్రోత్సహించడానికి ఉత్పత్తి ఋణాల పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు కోరమాండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ ఉపాధ్యక్షులు శ్రీ జాన్ కె జాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ పథకం కోరమాండల్ ఫెర్టిలైజర్ ప్రాజెక్టు ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం డిసెంబర్ 10 వ తేదీ నుంచి అమలుజరుపుతారు. ఈ పథకాన్ని స్టేట్‌బ్యాంకి సహకారంతో అమలుజరుపుతారు. ఈ ప్రాజెక్టుకు గత సంవత్సరం డిసెంబరు 10 వ తేదీన ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రారంభోత్సవంచేశారు

వార్షికోత్సవం సందర్భంగా జరిగిన బోర్డు సమావేశం అనంతరం పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, తమ సంస్థ ఎరువుల అమ్మకం ధరను టన్నుకు 40 రూపాయలు తగ్గిస్తున్నట్టు కూడా ఆయన ప్రకటించారు.

ప్రస్తుతం టన్ను 1231 రూపాయలు అమ్ముతున్నారు. ఈ ధర తగ్గించుకూడా ఈ నెల 10వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

ఈ ప్రాజెక్టు ప్రైవేటు రంగంలో అమెరికా సహకారంతో ఏర్పాటుచేశారు. ఫెర్టిలైజర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. వి. గిల్ మాట్లాడుతూ, గందకం ధర తగ్గినందున ఎరువుల ధర తగ్గించేందుకు వీలు కలిగిందని చెప్పారు.

విశాఖపట్నంలోని ఫ్యాక్టరీలో పూర్తి ఉత్పత్తికి త్వరపైన అటంకాలు కలుగుతున్నాయని. ఇ తవరకు విద్యుత్ సరఫరా నిరవధికంగా సరఫరా కావడంలేదని మేనేజింగ్ డైరెక్టరీ చెప్పారు. తగినంతగా నీటి సరఫరాలేదని, వాగన్ల కొరత కూడా ఉందని ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా విషయంలో అసంతృప్తికరమైన పరిస్థితిపట్ల ఆందోళన వెలిబుచ్చి, ఇటువంటి పరిస్థితులలో అవసరమైన సౌకర్యాలు కలిగించడానికి అందుకు సంబంధించిన అధికారులు తగిన చర్యలు తీసుకొనకుండా, విశాఖపట్నంలో అదనపు ఎరువుల ఫ్యాక్టరీలను ఏర్పాటుచేయడం లేని ఔచిత్యంపట్ల ఆయన అనుమానం వెలిబుచ్చారు.

ఇన్ని అటంకాలు ఉన్నప్పటికీ, ఉత్పత్తి శక్తిలో 85 శాతం ఉత్పత్తిని కంపెనీ సాధించిందని ఆయన తెలియజేశారు. ఒక సంవత్సర కాలంలో మూడికి మూడుశాతం ఉత్పత్తి చేయగలుగుతుందని కూడా ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఈ ఏడాది 20 లక్షల టన్నుల మేరకు ధాన్యం ఉత్పత్తి తగుదల

—వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 10—

ఆంధ్రప్రదేశ్‌లో ఆహారధాన్యాల ఉత్పత్తి ఈ ఏడాది 20 లక్షల టన్నుల మేరకు తగ్గగలదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఈఏడాది మామూలుగా వుండే ఏడి లక్షల టన్నుల నిల్వలు లేకపోవడం మాత్రమేగాక, మరొక పదింలక్షల టన్నుల కొరత కూడా ఏర్పడగలదని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

ఇటి పరిస్థితి మున్నెన్నడూ ఏర్పడలేదని, దీనికి దుర్భిక్ష పరిస్థితులు కారణంకాగా, శ్రీకాకుళంజిల్లాలో ఇటీవల వచ్చిన తుపానువల్ల పరిస్థితి మరింత విషమించినదని ఆయన అన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో పామపల్లి 15 వేల ఎకరాలలో కొబ్బరితోటలు ధ్వంసమైనవని ఆయన చెప్పారు.

రానున్న రెండు సంవత్సరాలలో మద్రాసు ప్రజలకు నెలూ ఏ సన్నబియ్యం లభించవని ఆయన చెప్పారు.

రైతులకు తగిన ధర గిట్టుబాటు లేని పక్షంలో ఈ మేలిరకం బియ్యం ఉత్పత్తి జరగదని ఆయన అన్నారు.

ఈ మేలిరకం ధాన్యాన్ని పండించడానికి ఒడుకు నెలూరు రైతులు ముందుకు రావడం లేదు. ధాన్యం రెండు పంటలు పండించడం వల్ల వారికి గిట్టుబాటు కలదని ఆయన అన్నారు.

ఈ బియ్యానికి మద్రాసు ప్రభుత్వం ప్రత్యేక ధర చెల్లించబడని పక్షంలో. ఈ విషయాన్ని ప్రజలు కేంద్రం దృష్టికి తీసుకొనివెళ్ళాలని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

ఈ రకం బియ్యాన్ని రైతులు ఉత్పత్తి చేస్తారా? లేదా అన్న సమస్యపట్ల ఆంధ్రప్రభుత్వానికి ఆసక్తి లేదని ఆయన చెప్పారు.

మద్రాసులో చెరకు ధరను గురించి మంత్రి ప్రస్తావిస్తూ ఆంధ్రలో టన్నుకు 119 రూపాయలు చెల్లిస్తుండగా, గత ఏడాది మహారాష్ట్రలో టన్నుకు 209 రూపాయలు ఇచ్చారని. దేశంలో మద్రాసులో వున్నంత తక్కువ ధర ఎక్కడ లేదని ఆయన అన్నారు.

మద్రాసులో చెరకు ఉత్పత్తి ఇంత తక్కువ వ్యయం కాగలదని తాను భావించడం లేదని, ఇది చాలా విచిత్రంగా వున్నదని, ఎవరి లాభంకోసం చెరకు ధరను ఇంత తక్కువగా నిర్ణయించారో తనకు బోధపడడం లేదని ఆయన అన్నారు.

చెరకుపంట పండించే విస్తీర్ణం తగ్గించడానికి ధరను తగ్గించిన పక్షంలో, ఇది రైతు వ్యతిరేక విధానమని శ్రీ తిమ్మారెడ్డి విమర్శించారు.

కొత్తగూడెంవద్ద ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన సమస్య

ప్రతినిధివర్గానికి మంత్రి గురుమూర్తి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 10— స్థాపించ సంకల్పించిన ఎరువుల ఫ్యాక్టరీని రామగుండంవద్ద స్థాపనకు బదులుగా, కొత్తగూడెంలో స్థాపన విషయమై ప్రభుత్వం ఒక నిర్ణయం గైకొనడానికి వీలుగా కొత్తగూడెంవద్ద లభ్యంకాగల బొగ్గు నిల్వల గురించి తిరిగి దర్యాప్తు తాను ఏర్పాటు చేయించగలనని పరిశ్రమల మంత్రి శ్రీ బి. గురుమూర్తి నిన్న తనను కలుసుకొన్న సలుగురు సభ్యులు గల కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ సంయుక్త కార్యాచరణ సమితి ప్రతినిధి వర్గానికి హామీనిచ్చారు.

రామగుండం వద్ద బొగ్గు తవ్వకానికి లభ్యం కాగల ప్రాంతం 75 44 చదరపు మైళ్ళు మాత్రమేనని, కొత్తగూడెం వద్ద 233.22 చదరపు మైళ్ళ ప్రాంతం లభ్యం కాగలదని ప్రతినిధివర్గం తెలియజేసినప్పుడు మంత్రి ఆశ్చర్యం వెలిబుచ్చారు.

శ్రద్ధాంజలి

భారత దేశములోని పారిశ్రామిక రంగములో ఎనలేని సేవ చేసి ప్రఖ్యాతి గాంచిన శ్రీ వెలగపూడి రామకృష్ణగారి C.I.E, I.C.S. (Retd) మరణం దేశానికి ఒక తీరని లోటు. ప్రభుత్వంలో అత్యున్నత పదవులను నిర్వహించి, కేంద్ర శాసనసభా సభ్యులై, పారిశ్రామిక రంగములో గొప్ప ప్రగతిని సాధించిన ప్రతిభాశాలి. అనేక పరిశ్రమలకు వ్యవస్థాపకులు. ఆంధ్రదేశములో ముఖ్యంగా వందదారు. నిమెంటు పరిశ్రమలు వారి నిర్విరామ కృషి ఫలితంగా నేటి ఉన్నత స్థితికి రాగలిగినవే.

వారి మరణమునకు మా ప్రగాఢ సంతాపమును తెలియచ్చుచు, వారి కుటుంబమునకు ఇందు మూలముగా మా హృదయపూర్వక సానుభూతిని అందచేసుకుంటున్నాము. భగవానుడు వారి ఆత్మకు సదా శాంతి చేకూర్చుగాక.

ఇట్లు

కీర్లంపూడి షుగర్ మిల్స్ ఉద్యోగ బృందము.

10—12—68

పిఠాపురం

సకాలంలో డబ్బు నిల్వచేయండి! విస్తారంలో మీకు సాయపడుతుంది!

భవిష్యత్ కార్యక్రమాలకు ఇప్పుడే పథకం వేయండి!!

రు. 10